తిరుపతి - చిత్తూరు
తెలుగు దినపత్రిక
30 వార్త 30 వార్షికోత్సవం
వార్త

గంగమ్మ ఆలయంలో
వేదోక్తంగా చండీ హోమం

తిరుపతి,ఏప్రిల్ 1ప్రభాతవార్త:

తిరుపతి నగర గ్రామదేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా పౌర్ణమి చండీ హోమం జరిగింది. పూజా కార్యక్రమములోపాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పులిగోరు మురళీకృష్ణారెడ్డి ,నగరపాలకసంస్థ అదనపు కమీషనర్ శారదా దేవి,ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. చండీహోమం ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ,ఆలయ ఇఒ ఎ. జయకుమార్ పర్యవేక్షణలో జరిగింది.

డిఎంహెచ్ఓగా డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ నాగశశిభూషణ్‌రెడ్డి బుధవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలోని డిఎంహెచ్ఓ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జిల్లా డిఎంహెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుదారాణి బదిలీ కావడంతో ఆమె స్థానంలో డిఎంహెచ్ఓగా డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి జిల్లాలో మాతృ, శిశు మరణాలు తగ్గించడానికి, వేసవి కాలంలో సంభవించే వ్యాధులపై అప్రమత్తంగా వుండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషన్‌ను డిప్యుటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ హానుమంతరావు, ప్రొగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ గిరి, శ్రీవాణి తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

అప్పు ఇచ్చిన పాపానికి.. హతమార్చాడు..!

హత్యకు గురైన మహిళ చంద్రమ్మ

గంగవరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
అత్యవసరమంటూ అత్త కూతురు వద్దకు డబ్బు కోసం మరిది వరసైన వ్యక్తి ఒకడు వచ్చాడు. దూరపు బందువు కావడం,వరసకు మరిది కావడంతో కాదనలేక అతని అవసరాల కోసం లక్ష రూపాయలు అతని చేతిలో పెట్టింది.డబ్బు తీసుకున్న ఆ దుర్మార్గుడు ఈ డబ్బును తిరిగి ఇవ్వకపోగా ఆమె దాచుకున్న డబ్బుపై కన్ను పడింది. ఆమె దాచుకున్న డబ్బును ఎలాగైనా కాజేయాలనే కుట్రతో మరో ఇద్దరు మిత్రులతో కలిసి మామిడి తోపు వద్ద మాటువేసి ఆ అమాయక అబలను అంతమొందించి అడవిలో శవాన్ని పడేశారు. ఈ సంఘటనకు సంబంధిన వివరాలిలా.. పెద్దపంజాణిలో చీటీలు నిర్వహిస్తున్న ఓ మహిళ మార్చి 30న పెద్దపంజాణిలో అదృ శ్యమై..మార్చి 31న రాత్రి పలమనేరు సమీపంలోని జగమర్ల అటవీ ప్రాంతంలో శవమై కనిపించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మండలంలోని చలమంగళం పంచాయతీ ఎగువ మిద్దెపల్లెకు గ్రామానికి చెందిన వెంకటరత్నం కుమార్తె చంద్రమ్మ(33)కు వికోట మండలం నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు చలపతి అనే యువకుడితో 15 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది, వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. ఆరేళ్ళ క్రితం చంద్రమ్మ తన భర్తను వదిలి బిడ్డలను తీసుకుని పుట్టింటికి వచ్చేసింది.తరువాత కొంత కాలం గంగవరం మండలం నాలుగు రోడ్లలో గల ఓ ప్రైవేటు గార్మెంట్స్ కంపెనీలో టైలరింగ్‌కు వెళ్తూ.. అనంతరం పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఓ రూమును అద్దెకు తీసు కుని టైలరింగ్‌తో పాటు నెలవారి చీటీలు నడుపుకుంటూ జీవనం సాగించేది. భర్త దూరంగా ఉండడంతో అదే గ్రామానికి చెందిన దూరపు బం ధువు వరసకు మరిది అయిన శంకరప్ప కుమారుడు సుబ్రమణ్యం (20) అనే వ్యక్తి ఆమెకు చేదోడు వాదోడుగా ఆర్థిక లావాదేవిలు వసూళ్ళకు ఆసరాగా ఉండే వాడు. ఆమె తన సొంతింటి కల కోసం కొంత మొత్తం డబ్బును దాచుకుంది. ఆమె దగ్గర తీసుకున్న డబ్బుతో పాటు ఆమె దాచుకున్న ఉన్న డబ్బును అతని విలాసాల కోసం ఎలాగైనా కాజేయాలని తాను ముందుగా రచించిన పథకం ప్రకారం మార్చి 30న చంద్రమ్మ వద్దకు వచ్చి ఇప్పుడు నువ్వు నాతో వస్తే నేను నీ దగ్గర తీసుకున్న లక్ష రూ పాయల అప్పును ఇచ్చేస్తాను, నాకు నిడిగుంట గ్రా మంలో వేరేవాళ్ళు ఇవ్వాలి అంటూ ఆ అమాయకు రాలిని నమ్మించి తన ద్విచక్రవాహనంలో తీసుకెళ్ళి ఈ దాష్టీకానికి పాల్పడ్డాడు. ఈ ఉ దంతం జిల్లా వ్యాప్తంగా సంచ లనంరేకింది. తన పథకంలో భా గంగా లింగాపురం వైపుగా బ యలుదేరి సమీపంలోని

మామిడి తోపు దగ్గర మాటువేసి..అంతమొందించిన మృగాళ్ళు..!

ఘటన స్థలంలో మృతురాలి బందవులు,ప్రజలు

పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు సుబ్రమణ్యం

మిలటరీ మామిడితోపులోకి తీసుకెళ్ళాడు. అప్పటికే మామిడితోపులో మాటు వేసిన జంగాలపల్లెకు చెందిన ప్రసాద్, బైరెడ్డిపల్లె మండలం చిన్న చెల్లారుగుంట గ్రామానికి చెందిన నూర్ అనే ఇద్దరు మిత్రులతో సుబ్రమణ్యం ఆ మహిళపై విచక్షణ రహితంగా అత్యాచారం చేసి ఇనుప రాడ్లతో తల వెనుక మోది,కత్తులతో శరీరంపై గాయాలు చేసి గొంతు కోసి దారుణంగా హతమార్చినట్లు తెలుస్తుంది. అనంతరం శవాన్ని రాత్రివేళ 20 కిలోమీటర్ల సమీపంలోని పలమనేరు పట్టణం జగమర్ల అడవీ ప్రాంతంలో గుట్టుగా పడేశారు. ఇది ఇలా ఉండగా మార్చి 31న ఉదయం నిందితుడైన సుబ్రమణ్యం ఏమి ఎరగనట్లు చంద్రమ్మ ఇంటి వద్దకు వెళ్ళి ఆమె కుటుంబ సభ్యులకు నిన్న రాత్రి నేను చంద్రమ్మ ద్విచక్రవాహనంలో ఇంటికి వస్తుండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దారిలో తమను అడ్డగించి కత్తులతో బెదిరించి చంద్రమ్మను కిడ్నాప్ చేసుకుపోయారంటూ, అడ్డుకోబోయిన తనను చితకబాది ఈ విషయం ఎవరికైన చెప్తే చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురిచేయడంతో రాత్రంతా దిక్కుతోచని స్థితిలో ఉండిపోయానని కట్టుకథలు అల్లాడు. చంద్రమ్మ కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు వారి శైలిలో నిందితున్ని విచారిస్తే అసలు నిందితుడే సుబ్రమణ్యం అని తేలడంతో ఏ విధంగా హత్య చేశారో ఎక్కడ పడేశారో పోలీసులకు పూసగుచ్చినట్లు నిందితుడు సుబ్రమణ్యం తెలిపాడు.ఈ ఘటన తెలుసుకున్న గ్రామస్తులంతా బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిపై,గంగవరం పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి రాస్తారోకో చేశారు.గంగవరం రూరల్ సిఐ పరశురాముడు నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి గ్రామాల్లో
ప్రత్యేకాధికారుల పాలన

నేటితో ముగియనున్న సర్పంచ్‌ల పాలన

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త
గ్రామ సర్పంచ్‌ల పరిపాలన నేటితో ముగియనుంది. శుక్రవారం నుంచి ప్రత్యేకా ధికారుల పాలనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొత్తగా పంచాయతీ ఎన్నికలు జరిగి కొత్త సర్పంచ్‌లు వచ్చే వరకు ప్రత్యేకాధికారులే పెత్తనం చెలాయిస్తారు.శ్రీకాళహస్తి నియోజక వర్గంలో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలు ఉన్నాయి. ఐదేళ్ళ పాటు గ్రామాల్లో సర్పంచ్‌ల పాలన సాగింది.గ్రామాలు పరిపాలనకు పట్టుగొమ్మలు అంటారు. అలాంటి గ్రామ పాలన వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా మారింది. ఎన్నికలు ఓ ప్రహసనంగా జరిగాయి.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసాయి.పాలకులు ప్రజా స్వామ్య వ్యవస్థకు చరమ గీతం పాడి నాయకులు తమ సొంత అజెండాతో ముందుకు వెళ్ళారు. ఎన్నికలే లేని ఏక గ్రీవాలుగా మలచుకున్నారు. విచ్చల విడిగా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి సర్పంచ్ పదవిని 'వేలం పద్ధతిలో' సొంత మనుషులను నియమించుకున్నారు.

వైకాపా పాలనలో సర్పంచ్‌లు దిష్టి బొమ్మలు: కూటమిలో అభివృద్ధి ప్రధాతలు

ఐదేళ్ల పంచాయతీ సర్పంచ్‌లను గత పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా కాకుండా వేలం పద్ధతిలో ఎంపిక చేసారు. పోలింగ్‌బూత్‌లకు బదులు పార్టీ కార్యాయమే వేదికగా ఎంపిక జరిగింది. ఒక్కొక్క సర్పంచ్ పదవి లక్షల్లో పదవులు కావాల్సి న వారు పాడుకున్నారు. ఎన్నికైన తరువాత మూడేళ్ల పాటు పంచాయతీ నిధులను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సర్దుబాటు చేసుకున్నారు. కేంద్రం అందించే నిధులు కూడా పంచాయతీలకు రాక ప్రజలకు మొహం చూపని పరిస్థితి చోటు చేసుకుంది.కనీసం కాలువల్లో చెత్తలు తొలగించుటకు, వీధి దీపాలు వెలిగించుటకు, చివరకు ప్రజల ఆరోగ్యానికి సంబందించి క్లోరినేషన్ చేయటానికి కూడా పైసల్లేక అభివృద్ధి పనులు చేపట్టలేక ప్రజలకు మొహం చూపలేక పదవుల 'దిష్టిబొమ్మలా' గడిపారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊపిరి పోసారు. కేంద్రం నుంచి నిధులను సాధించారు. అస్తవ్యస్తంగా మారిన పంచాయతీ వ్యవస్థను సంస్కరించుటకు చర్యలు తతీసుకున్నారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు,గ్రామీణ రోడ్లును సింగారించుటకు నిదులను మంజూరు చేసారు. గత పాలనలో విద్యుత్ బిల్లులకు జమ చేసిన నిధులు కూటమి వచ్చిన తరువాత అభివృద్ధికి అవకాశం కల్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా వైకాపా నియమించిన సర్పంచ్‌లే ఉన్నారు.అయితే పార్టీలతో ప్రమేయం లేకుండా నిదులు మంజూరు చేసారు. దాంతో రెండేళ్ళ పాటు సొమ్ములు ఇచ్చి కొనుగోలు చేసిన సర్పంచ్ పదవులకు కొంత ఊరట కల్గించారు. పనులు చేస్తూ ప్రజలకు కనబడ్డారు.వీరి పదవి కాలం గురువారంతో ముగుస్తుంది.

పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

రేణిగుంట ఏప్రిల్ 1 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను బుధవారం రేణిగుంట మండలం గురవరాజు పల్లె గ్రామం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. రేణిగుంట మండలంలో వివిధ గ్రామాల్లో ఆయా సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు టిడిపి నేతలతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. సాయంత్రానికి దాదాపు 90 శాతం పైచిలుకు పింఛన్ల పంపిణీ పూర్తయింది. గత నెలలో పండుగల కారణంగా కొంతమందికి పింఛన్లు పంపిణీ కాలేదు వీటితో కలిపి రెండు పింఛన్లను అధికారులు ఒకేసారి పంపిణీ చేశారు. కలెక్టర్ తో పాటు ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు

- కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. చిత్తూరు కయనికట్టు వీధిలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పెన్షన్ మొత్తం ఎంత వస్తుంది! ఎవరు ఇస్తున్నారు! అని ఆరా తీశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4 వేలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 2,38,880 మంది లబ్ధిదారులకు రూ.100.53 కోట్ల పెన్షన్‌ను అందిస్తున్నామన్నారు. అలాగే చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 16,032 మంది లబ్ధిదారులకు రూ.7.11 కోట్ల పెన్షన్ మొత్తంను ప్రతి నెల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, మాజీ డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం నగర కమిటీ సభ్యులు, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో కలకలం...

రిజిస్ట్రార్‌పై అట్రాసిటీ కేసు డిమాండ్

తిరుపతి ఏప్రిల్ 1 ప్రభాత వార్త
ఎస్వీయూలో రిజిస్ట్రార్ భూపతినాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. విద్యార్థి నాయకులను కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి.ఈ ఘటనకు నిరసనగా బుధవారం రెండవ రోజు కూడా విద్యార్థి సంఘాల నాయకులు వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట మోకాళ్లపై నిలబడి ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. రిజిస్ట్రార్ వ్యాఖ్యలు సామాజికంగా వెనుకబడిన వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు ఆరోపించారు.విద్యార్థుల గౌరవాన్ని కించపరిచే విధంగా ప్రవర్తించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసనలో గిరిజన నవ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్ నాయక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అమృతేజ్, శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ అధ్యక్షుడు సుందరరాజు, పీడీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు లోకేష్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి నాయకులు ప్రేమ్ కుమార్, ముని, యుగంధర్ మాదిగ, సుకుమార్, చంద్ర నాయక్, విజయ్ ఉత్తరాది, రాజా తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఉత్సవర్ల వసంతోత్సవ స్నపనం



తిరుమల,ఏప్రిల్ 1 ప్రభాతవార్తప్రతినిధి:
ఆనందనిలయం పడమరవైపు వసంతమండపంలోఒకేసారి ముగ్గురు ఉత్సవర్లు విశేష స్నపనంతో సేదదీరిన సందర్భం బుధవారం మధ్యాహ్నం తిరుమలలో వేదోక్తంగా జరిగింది. వేసవి ఉపశమనం నుండి సేదదీర్చేందుకు మలయప్ప ఉత్సవమూర్తులకు మూడురోజులపాటు జరిపించిన సాలకట్ల వసంతోత్సవాలు బుధవారం సాయంత్రం ముగిశాయి. చివరిరోజు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పతో బాటు సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. ఒకే వేదికపై ఉత్సవమూర్తులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు. కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి,ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,భక్తులు పాల్గొన్నారు.

నిత్యభక్తుడి భుజస్కంధాలపై శ్రీరామచంద్రుడు

చంద్రగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
తన ఆరాధ్య దైవాన్ని గుండెల్లో నింపుకుని శ్రీరామనామ స్మరణలో నిత్యభక్తుడైన హనుమంతుడి భుజస్కంధాలపై శ్రీరామచంద్రుడు ఆశీనులై చంద్రగిరి పట్టణ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. టిటిడి అనుబంధ శ్రీకోదండరామ స్వామి వారి ఆలయంలో రాములవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శ్రీసీతారామలక్ష్మణ సమేత భరతశత్రుఘ్ను హనుమ స్వామి వార్లకు అభిషేకం నిర్వహించి, విశేష అలంకరణలతో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఆలయ కంకణభట్టార్ శ్రీనివాస భట్టార్ వాహన విశిష్టతను వివరిస్తూ శ్రీరామచంద్రుడి దాస్య భక్తుల్లో హనుమంతుడు అగ్రస్థానంలో నిలుస్తాడని అన్నారు. అట్టి హనుమంతుడిని వాహనంగా చేసుకుని విహరించే శ్రీరామచంద్రుడిని దర్శించుకోవడం ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దినేష్, ఓఎస్‌ఓలు బెల్లంకొండ ప్రసాద్, రామకృష్ణ,పరిచారిక రామాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐరావతం వాహనంపై దశరథ తనయుడు

తవణంపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
మండలంలోని అరగొండ శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీసీతా సమేతుడైన కోదండరాముడు ఐరావతవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల గత నెల 27 నుండి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈమేరకు ఆరవరోజు బుధవారం స్వామివారికి ఏనుగు వాహనసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అరగొండ, పైమాఘంకు చెందిన నాయీ బ్రాహ్మయణ కులస్థులు ఉభయదారులుగా వ్యవహరించి ఉదయం వరుస ఉభయం తీసుకు వచ్చారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అలంకరించి ప్రత్యేకపూజలు చేసి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ఏనుగువాహనపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్‌స్వామి, ఉత్సవ ఉభయదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపద్రవాలను అడ్డుకొనలేం: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత పొందవచ్చు

సంపూర్ణానందగిరి స్వామి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త
నేడు ప్రకృతి కోపిస్తుంది. రక రకాల ఉప ద్రవాలు సంభవిస్తున్నాయి. వాటిని ఆపలేము. కానీ వాటి ప్రభావం నుంచి ఉపశమనానికి ఆధ్యాత్మిక చింతన ఒక్కటే మార్గమని ఆశ్రమంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సభల నిర్వాహకులు సంపూర్ణానందగిరి స్వామి అన్నారు. బుధవారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆశ్రమ ఆవరణ వివిధ ప్రాంతాల సాధువులు,పీఠాదిపతులతో కళ కళ లాడింది. మూడు రోజులుగా పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి, ఉత్తరాధికారి సంపూర్ణానందగిరిస్వామిలు పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు భోజన వసతులతో పాటు పీఠాధిపతులకు బస సదుపాయం కల్పించటంలో తలమునకలయ్యారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సభా వేదికమీద సభను ప్రారంభించిన సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రజలు గురువులు, పెద్దల ఆజ్ఞబద్ధ జీవితాన్ని గడిపితే తపస్సుతో సమానమని దుఖం అనే శరీర దేవాలయాన్ని ఆధ్యాత్మిక చింతనతో సంస్కరించుకొని సనాతన సన్మార్గంలో సాగాలని పిలుపు నిచ్చారు.

మనిషి దారి తప్పినపుడు ఉపద్రవాలు వస్తాయి:

మనిషి ప్రకృతిని విస్మరించి తన సొంత ఆలోచనలతో దేవుని పక్కన పెట్టి నడుచుకున్నపుడు ఉప ద్రవాలు చోటు చేసుకుంటాయని ఆయన అన్నారు.నేడు ఇంట్లోనూ, రాజకీయాల్లోనూ ఎక్కడ చూసినా ఆశాంతి,ఆందోళనలు చోటు చేసుకున్నాయన్నారు. దానికి కారణం మనం దేవుని మార్గాన్ని వీడటమే అన్నారు. మనిషిలో భగవంతునిపై పూర్తి విశ్వాసం లేకపోవటంతో రక రకాల ఆందోళనలకు గురౌతున్నారన్నారు. సుఖ దుఃఖాలు శాశ్వతం కాదని ఆధ్యాత్మిక చింతనతో వాటి ప్రభావం నుంచి ఉపశమనం పొందవచ్చునని వివరించారు.ఆధ్యాత్మికత ఉప ద్రవాలను తట్టుకునే శక్తిని అందిస్తుందని వివరించారు.ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాధువుల బోధనలు మనిషి జీవితాన్ని మార్చుతాయని వివరించారు. సభలో పాల్గొన్న పీఠాధిపతుల్లో వశిష్ట ఆశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామి, చిన్మయమిషన్ నుంచి శివప్రకాశానందగిరి స్వామి, శంకరానందగిరి ఆశ్రమ పీఠాధిపతి గురుచరణ నందగిరి స్వామి,పుత్తూరు ఆశ్రమపీఠాధిపతి శివానందగిరి స్వామి విచ్చేసారు.వారు భక్తుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేసారు.

జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల అప్రమత్తం

- నేడు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ క్యాంపు
- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ లెప్రసీవార్డును ప్రారంభించిన అనంతరం గురువారం జర్నలిస్టులకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. నిత్యం పని ఒత్తిడిలో వుండే జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు అవసరమని, ప్రభుత్వం నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను జర్నలిస్టులు, వారి కుటుంసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

సినిమాలపై లోతైన అవగాహన కల్పించడానికి

అపోలోలో మూవీ క్లబ్ ఏర్పాటు

- అపోలో యూనివర్సిటీ విసి డాక్టర్ హెచ్ వినోద్‌భట్

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సినిమాలపై లోతైన అవగాహన పెంపొందించడానికిది అపోలో యూనివర్సిటీలో మూవి క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ పేర్కొన్నారు. ది అపోలో యూనివర్సిటీలో బుధవారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ మూవి క్లబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ వినోద్‌భట్ మాట్లాడుతూ సినిమా కేవలం వినోదానికి పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించే శక్తివంతమైన మాధ్యమమన్నారు. సినిమా సమాజంను ప్రతిబింబిస్తుందని, సమాజం సైతం సినిమాను ప్రభావితం చస్తుందన్నారు. విద్యార్థులు సినిమాల ద్వారా ప్రభావితులవుతారని, అందుకే వాటిని లోతుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. ప్రొఫెసర్ పరదేశ్ హిరేగంగే మాట్లాడుతూ సినిమా సమాజానికి అద్దమని, విద్యార్థులు సినిమాలను విశ్లేషణాత్మక దృక్పథంతో చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీయన్ సెంటర్ ఫర్ ఫిలాసఫికల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ మాజీ డైరెక్టర్, మణిపాల్ ఆకాడెమి ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ ప్రొఫెసర్ పరదేశ హిరేగంగే, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.పోతురాజు, అడిషనల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.అనిల్‌కుమార్, ఎఐఎంఎస్ఆర్ డీన్, ప్రెఫెసర్ అల్ఫ్రెడ్ జె ఆగస్టీన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జింటో మాథ్యూ, స్టూడెంట్స్ ఆఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, మూవీ క్లబ్ ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్ డి.అబిలాష్, తదితరులు పాల్గొన్నారు.

సత్వరం 12వ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు

- ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లింపుకు చర్యలు
- చిత్తూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎదుట యుటిఎఫ్ నిరాహారదీక్షలు

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ సత్వరం 12వ పిఆర్‌సి కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్‌ను సత్వరం రద్దు చేయాలని రాష్ట్ర యుటిఎఫ్ సహాధ్యక్షులు ఎ.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. చిత్తూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం జరిగిన యుటిఎఫ్ నిరాహారదీక్ష శిబిరంలో రాష్ట్ర యుటిఎఫ్ సహాధ్యక్షులు ఎ.సురేష్‌కుమార్ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ళ క్రితం ఏర్పాటైన ప్రభుత్వానికి అవసరమైన మేరకు సమయం ఇవ్వడం జరిగిందని, గత దీపావళికి సిఎం నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా వుంటానని పేర్కొని మళ్ళీ అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను ప్రభుత్వం బకాయి పడ్డ మొత్తాలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నమ్మి మద్దతు పలికామని అయితే ఎన్నికల అనంతరం బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ పెద్దలు ఉద్యోగ, ఉపాద్యాయ, పెన్షనర్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఎసి ఛైర్మన్ పివి రాఘవులు, జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రెడ్డప్పనాయుడు, మణిగండన్‌లు, రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్‌నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షలు కె.సదాశివరెడ్డి, సహాధ్యక్షులు రెహెనాబేగం, డి.ఏకాంబరం, బి.ఈశ్వరమహేంద్ర, ఎం.పార్ధసారధిలు, నాయకులు పంటపల్లి సురేష్, పిసి బాబు, ఎం.శ్రీనివాసులు, బి.రామ్మూర్తినాయక్, ఆడిట్ కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మరో 10 డివిజన్లు పెంపు

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర వ్యాప్తంగా వున్న మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో డివిజన్ల సంఖ్యను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా 10 డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 50 డివిజన్లు వున్నాయి. ఈ సారి అదనంగా మరో 10 డివిజన్లు ఏర్పాటు కానుండటంతో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం డివిజన్ల సంఖ్య 60కు చేరనున్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా మరో 10 డివిజన్లు ఏర్పాటు కానుండటంతో ప్రస్తుతం వున్న డివిజన్లు సైతం తారుమారు కానున్నాయి.

ఇద్దరు మహిళలపై కత్తితో దాడి

- పిజిఆర్ఎస్ పిటీషన్ విచారణ సమయంలో ఘటన

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇరు వర్గాల మధ్య వచ్చిన సమస్యను పరిష్కరించడానికి అధికారులు చేసిన ప్రయత్నం విఫలం అయ్యింది. ఈ సందర్భంగా ఓ వర్గంకు చెందిన అతని మరొక వర్గంలోని ఇద్దరు మహిళలపై కత్తితో దాడి చేయడంతో వారు గాయాలపాలై చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వివరాలిలా వున్నాయి. యాదమరి మండలం ఆరిమాకులపల్లి గ్రామంకు చెందిన భాస్కర్‌నాయుడు, ఆయన బంధువులైన మహిళలు సులోచన, సరస్వతి, లక్ష్మీలకు గత రెండేళ్ళుగా వ్యవసాయ బోరుతో పాటు వ్యవసాయ భూముల విషయంలో తగాదాలు వున్నాయి. ఈ మేరకు వ్యవసాయ బోరు విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వినతిపత్రం రావడంతో ఈ సమస్యను పరిష్కరించడానికి ట్రాన్స్‌కో ఎస్ఇ కార్యాలయ అధికారులు బుధవారం భాస్కర్‌నాయుడుతో పాటు మరో వర్గానికి చెందిన వారిని విచారణకు పిలిపించారు. ఈ మేరకు గిరింపేటలోని ట్రాన్స్‌కో ఎస్ఇ కార్యాలయంలో విచారణ జరుగుతున్న సమయంలో భాస్కర్‌నాయుడు తాను అప్పటికే సిద్ధం చేసుకుని వున్న కత్తితో లక్ష్మీ, సులోచనలపై దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో వీరిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఈ మేరకు కేసు నమోదు చేసి ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు.

అనధికార రుణయాప్‌లపై అప్రమత్తం

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: అనధికార రుణ యాప్స్‌పై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండాలని ఎస్పీ తుషార్ డూడి సూచించారు. ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రుణం అవసరమైతే ఆన్‌లైన్‌లో అందుబాటులో వున్న యాప్స్‌ను వినియోగించే సమయంలో అవగాహనతో వ్యవహరించాల్సిన అవసరం వుందన్నారు. ఈ లోన్ యాప్స్ మొదట తక్కువ డాక్యుమెంట్లతో త్వరగా రుణం ఇస్తామని ఆకర్షిస్తాయని, ఆపై అధిక వడ్డీలు, దుర్వినియోగ పద్దతులు, బెదిరింపులు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించబడిందన్నారు. కొందరు బాధితులు తీవ్ర ఒత్తిడికి గురవుతూ కుటుంబ సమస్యలు సైతం ఎదుర్కొంటున్నారన్నారు.

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తవణంపల్లె మండలం మైనగుండ్లపల్లెకు చెందిన సుబ్రమణ్యంరెడ్డి అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గణనాధుని దర్శించుకున్న రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముఖేష్ రాజ్ పురోహిత్ కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్ర గ్రంధాలయ నిర్మాణపనులను పరిశీలించిన ఛైర్మెన్

- రూ. రెండో విడత రూ. 75లక్షలు మంజూరు
- జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ రెడ్డివారి గురవారెడ్డి

చిత్తూరురూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా కేంద్ర గ్రంధాలయ నూతన భవన నిర్మాణపనులను జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ శ్రీరెడ్డివారి గురవారెడ్డి మంగళవారం గ్రంధాలయ కార్యదర్శి ఆర్‌వీఆర్ ఎస్ఎస్ శర్మతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జిల్లా కేంద్రంలో గ్రంధాలయ భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, భవన నిర్మాణ పనుల కోసం రెండో విడతగా రూ. 75లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీలేకుండా అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయసంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్ఎస్ఎస్ శర్మ, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ల పంపిణీతో పేదల కళ్లలో ఆనందం

చిత్తూరురూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆదేశాల మేరకు 37వ డివిజన్‌నందు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఫించన్లను అందజేయడంతో వారి కళ్లల్లో ఆనందం వెల్లి విరిస్తోందని 37వ డివిజన్ బిజెపి ఇన్‌ఛార్జ్, భాజపా చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు జి షణ్ముగం తెలిపా రు. ఉదయమే ఇంటింటికి వెళ్లి వికలాంగులు, వితంతువులు, వృద్దులకు ఎన్టీఆర్ భరోసా పించన్లను సచివాలయ సిబ్బందితో కలసి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షణ్ముగంతో పాటు సచివాలయ అడ్మిన్, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం

చిత్తూరురూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడివుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ కార్యక్రమాలలో ఆయనకు అంటూ ముద్రవేసుకున్నారనీ, ఆయన అడుగుజాడల్లో నిరంతరం శ్రమిస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు వెన్నంటివుండి సహాయసహకారాలందిస్తానని 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో లబ్దిదారుల ఇళ్ల వద్దకు వేళ్లి పంపిణీ చేసారు. ఎమ్మెల్యే సహకారంలో నగరపాలకసంస్థ ఆద్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, అలాగే వార్డు నందు ఇతర సమస్యలు ఏమైనా వుంటే తనకు తెలియజేస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీ యోగేశ్వర్, ఆరోగ్యవిభాగ సెక్రటరీ హరిక్రిష్ణ, సచివాలయ మేస్త్రీ దేవేంద్ర, విఆర్వో కిషోర్, ప్లానింగ్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ శ్రీనివాసన్‌కు ఘనంగా సత్కారం

చిత్తూరురూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: గత 35 సంవత్సరాలుగా ప్రజా రవాణాశాఖలో కండక్టరుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న టి.శ్రీనివాసన్ శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆర్టీసి 2వ డిపో డిఎం రూపశ్రీ పేర్కొన్నారు. మంగళ వారం డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో శ్రీనివాసన్, పద్మిని దంపతులకు జ్ఞాపికను అందజేసి దుశ్శాలువతో డిపో డిఎంతో పాటు యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ సన్మాన డిఎంతో పాటు యూనియన్ నాయకులు, తోటి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుల రేవు ప్రాంతాన్ని పరిశీలించిన టూరిజం అధికారులు

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త మండలంలోని అడవి బూదుగూరు ,కొటాలూరు పంచాయతీల మధ్యన ఉన్న బొగ్గుల రేవు ప్రాంతాన్ని బుధవారం టూరిజం శాఖ అధికారులు పరిశీలించారు. ఇక్కడ పాలారు నది సమీపంలో చెక్ డాం ఉండడం తోపాటు ఆలయం సైతం ఉంది. ఈ ప్రాంతం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఇక్కడ టూరిజం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. దీంతో టూరిజం అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొటాలూరు సర్పంచ్‌రాజేంద్రన్, మాజీసర్పంచ్‌సంజీవ రాజులు, మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కుప్పం ఆర్టీసీ బస్టాండ్‌లో వైస్ ఛైర్మన్ అకస్మిక తనిఖీ

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త. కుప్పం ఆర్ టి సి బస్టాండ్ లో ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, టికెట్ వ్యవస్థ, బస్సుల సమయ పాలన తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండ్ చుట్టుపక్కల అభివృద్ధి పనులను కూడా సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో సుమారు రూ.70 కోట్ల వ్యయంతో కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇప్పటికే సిద్ధమయ్యాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కొత్త బస్సులు కూడా అందుబాటులోకి తీసుకురావడంతో ప్రయాణ సౌకర్యాలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిఎం స్వామి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన చెత్త బండ్లను దుర్వినియోగం

పూతలపట్టు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త పూతలపట్టు మండలం పోటు కనుమ గ్రామపంచాయతీలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో ఉన్నటువంటి చెత్త సేకరించు ఆటో బండ్లను, ఉదయం చెత్త సేకరించిన తర్వాత ఆ ఆటో బండ్లను ఇతర బాడుగలకు పంపిస్తూ తద్వారా వచ్చేటువంటి డబ్బులను గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీలు తమ సొంతానికి ఉపయోగించుకొనుచు ప్రభుత్వం ఇచ్చిన బండ్లను దుర్వినియోగం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు ఆ చెత్త బండి బాడుగలు తోలుతున్న సమయంలో ఫోటోలు తీసి గ్రామంలో అందరి మొబైల్స్ లో చెక్కర్లు కొడుతున్నాయి. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారులు, ఈ విషయం పై విచారణ చేసి పై తెలిపిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణి

పూతలపట్టు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త పూతలపట్టు మండలం పోటుకనుమ గ్రామ పంచాయతీ హెచ్ డబ్ల్యూ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్రమంలో పోటుకనుమ గ్రామానికి చెందిన కాణిపాకం వంసిద్ధి వినాయకస్వామి ఆలయ ధర్మకర్తల మం డలి సభ్యులు ఊట్ల నాగరాజు నాయుడు, సాగు నిటీ సంఘం అధ్యక్షులు బి. యువరాజులు నాయుడు, బూత్ కమిటీ ఇంచార్జ్ ఆర్. సురేష్. మాజీ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు కె. సుబ్బరాజులు, నాయ కులు సుధాకర్ నాయుడు, రాజగోపాల్ నాయుడు, చంగ్రాయులు, అంజి, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్య రానివ్వకండి

గంగాధర నెల్లూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే విఎం థామస్ అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం పాతపాలెం హరిజనవాడలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు పాతపాలెం పంచాయతీ మిట్ట కొత్తూరులో నూతన సిసి రోడ్డును ప్రారంభించారు అనంతరం పాచిగుంట పంచాయతీ బాలాపురం పాచిగుంట గ్రామాలలో నూతన బోర్వెల్లను ప్రారంభించారు. మధ్యాహ్నం పాచిగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వర్ణ సచివాలయాన్ని ప్రారంభించారు. పిజిఆర్ఎస్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకొని కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కొన్నింటిని సంబందిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక సమస్యలు వున్న అవ్వ తాతల వితంతు వికలాంగుల పించన్లను మొదటి తారీకునే అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కృష్ణమ నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ సిగిల్ విండో అధ్యక్షుడు మోహన్ నాయుడు నాయకులు హరీష్ యాదవ్ శ్రీధర్ యాదవ్ పురుషోత్తం నాయుడు రఘునాయుడు శిల్ప గోపి రాజేష్ శాంతకుమార్ జీవలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త రైతుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఏనుగుల దాడుల్లో పంటలు నష్టపోయిన ఎనిమిది మంది రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన 1.28 లక్షల డీడీలను రైతులకు ఆయన అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా సీఎం చంద్రబాబు స్పందించి రైతులను ఆదుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఏనుగుల దాడుల్లో పంటలు కోల్పోయిన రైతులకు పరిహారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా చర్యలు చేపట్టారన్నారు.

వైకాపాను వీడి తెదేపాలో చేరిన ఆవుల నత్తం గేటు గ్రామస్తులు

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త మండలంలోని మిట్టపల్లి పంచాయతీ ఆవుల నత్తం గేటు గ్రామానికి చెందిన నగేష్ కుటుంబ సభ్యులు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తరణ కమిటీ సభ్యులు కేకన్నన్ ,టిడిపి మండల అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇన్చార్జ్ హైదర్ వలీ, పంచాయతీ టిడి నాయకుల సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీను వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కే యం యుడా ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబుల సూచనల మేరకు కుప్పంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి తాము వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ లీలా వెంకటేష్ ,నాయకులు చలపతి ,మంజునాథ్ ,సామిడి, శివరాజ్ ,బాలకృష్ణ పాల్గొన్నారు.

కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ సదస్సు

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీస్ పై జాతీయస్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును బీసీ ఎన్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బెంగళూరులోని సాంసంగ్ సంస్థ చీఫ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, హెచ్ పి ఈ సంస్థ నెట్వర్క్ ఇంజనీర్ దేవేంద్రన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 6జి టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, భవిష్యత్తు కమ్యూనికేషన్ వ్యవస్థలపై వారు వివరించారు .ఈ జాతీయ సదస్సుకు దేశవ్యాప్తంగా 100కు పైగా పరిశోధన పత్రాలు అందాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రభుత్వ పాఠశాలకు బీరువా విరాళం

కుప్పం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త మున్సిపాలిటీ పరిధిలోని తంబిగానిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక బీరువాను విరాళంగా అందజేశారు .ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు చదివిన పాఠశాలకు తమ వంతు సాయం అందించినట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు అరుణ, సంధ్య విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పురోగతికి, అభివృద్ధికి తల్లిదండ్రులే మూల కారణమని హెచ్ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు షేక్ నసీరుద్దీన్ ,గణపతి, మునిరాజు, వెంకటేష్, శ్రీనివాసులు, గంగప్ప, శివ నే శన్ ,రవి పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టం చెక్కులు అందజేత

కుప్పం ఏప్రిల్ 1 ప్రభాతవార్త మండలంలోని పైపాళ్యం పంచాయితీ లో ఏనుగుల దాడులతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పంట నష్ట పరిహారం చెక్కులను బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ ,తెలుగు యువత అధ్యక్షుడు కనక రాజ్, రెస్కో డైరెక్టర్ మురళి ,యూనిట్ ఇంచార్జ్ వ ల్లెప్ప తదితరులు అందజేశారు .కార్యక్రమంలో డిఆర్‌ఓ సమీర్ భాష, రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా ప్రభుత్వం కృషి

శాంతిపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివే లా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మోడల్ స్కూల్ లో మిషన్ మోడల్ మైండ్స్ నీట్, ఐఐటి కోచింగ్ సెంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమాలతో అనుసంధానించిందన్నారు. పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణను అందించి వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు కూడా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఐటి ,నీట్ లాంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో విజయాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ ,సర్పంచ్ జనార్దన్ రెడ్డి ,నేతలు చంద్ర, మణి,గిరి, మాజీ ఎంపీపీ పుష్ప నారాయణస్వామి, ఎంఈఓ లు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవం

రామకుప్పం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త మండల కేంద్రంలో నెలకొని ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు వైభవంగా రథోత్సవం నిర్వహించారు. బుధవారం ఉదయం అభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం బ్రాహ్మణ సంఘం వారు అన్నపూర్ణానంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి ఉత్సవంపై అధిరోహించారు. గోవింద నామాలు, శివనామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగించారు. భక్తులు పేరుపై అరటిపండు, దవనం వేసి మొక్కలు తెచ్చుకున్నారు. సాయంత్రం స్వామి వారి రతాన్ని ఆలయ మాడవీధుల్లో వేద పండితుల మంత్రాచారణ, మంగళ వాయిద్యాలు నడుమ విహరింప చేశారు. భర్తలు అడుగడుగున కొబ్బరికాయలు కర్పూర హారతులు ఇచ్చారు. ఉభయదారులుగా సజ్జల చంగారెడ్డి కుటుంబీకులు వ్యవహరించారు.

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

రామకుప్పం, ఏప్రిల్ ప్రభాతవార్త 1: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఇటీవల ఏనుగుల దాడుల్లో నష్టపోయిన రైతులకు చెక్కులు అందజేశారు. మండలంలోని ననియాల, ఎస్ గొల్లపల్లి, రామాపురం తండా, నారాయణపురం తండ, ననియాల తాండ తదితర గ్రామాలకు చెందిన 91 రైతులకు 7 లక్షల 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఏనుగుల దాడిలో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అండగా ఉన్న ది న్నారు. ఏనుగులు పంటల పైకి చోరపడకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అటవీ ప్రాంతంలో కందకాలు, సోలార్ కంచె మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. వన్య ప్రాణుల సంక్షేమానికి అటవీ లోతట్టు ప్రాంతంలో ఆహారం, నీరు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్, యూనిటీ ఇన్చార్జ్ సీతాపతి, పిఏసిఎస్ ఛైర్మన్ మహమ్మద్ రఫీ, ఎంపీటీసీ అరుణ జ్ఞాన శేఖర్, డిస్కో డైరెక్టర్ మనోహర్, శ్రీరాములు రెడ్డి, రమేష్ రెడ్డి, ఆదిల్, గణేష్, అటవీ అధికారులు ధనుంజయులు, హరికుమార్ ,బాల నరసింహులు, బావజన్, హరిబాబు ,నిరంజన్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

26న ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు

తిరుపతి క్రీడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కి ఈ నెల 26 తేదీన ఆదివారం, నూతన కమిటీని ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జనరల్ బాడీ మీటింగ్ నందు నిర్ణయించిన్నట్లు సెక్రెటరీ ఏ. రెడ్డెప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు 26వ తేదీ శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, తిరుపతి నందు నిర్వహిస్తున్నట్లు తీర్మానించారు. 26న ఉదయం 10 గంటలకు నామినేషన్స్ స్వీకరించి, 12 గంటలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన కమిటీని అదే రోజు సాయంత్రం 3 గంటలకు ఎన్నికల అధికారి ద్వారా ప్రకటించడం జరుతుందన్నారు. వివరాలకు 9963998853, 9573369459 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

పెన్షన్ దారుల కళ్ళలో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : షణ్ముగంరెడ్డి

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాలతో చిత్తూరు పార్లమెంట్,నగరి నియోజకవర్గం పుత్తూరు మున్సిపాలిటీ 5వ వార్డు బండారుపల్లి, గంగమాంబపురం గ్రామాల్లో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు చిత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు యూనట్ ఇన్‌చార్జి ఏళుమలైరెడ్డి, టీడీపీ రాష్ట్ర వన్నికుల క్షత్రియ సాధికార కమిటీ నాయకులు అయ్యప్ప, వార్డు అధ్యక్షుడు నాగరాజు, వార్డు తెలుగు యువత అధ్యక్షుడు చిదంబరం, వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు దినేష్, వార్డు ఐటీడీపీ అధ్యక్షుడు గణేష్, బీసీ నాయకులు నరసింహులు, రోశమ్మ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం

పాకాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పాకాల మండలం ఉప్పర పల్లె పంచాయతీ, ఊట్లవారిపల్లె గ్రామములో వెలిసియున్న శ్రీపట్టాభి రామస్వామి వారి దేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ పట్టాభి రామస్వామికి సీతమ్మ తల్లికి ముత్యాల పందిరిలో వేద మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల నడుమ అభిజిత్ లగ్నములో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల విందుగా భక్తజన సందోహం నడుమ ఆద్యాంతం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి అమ్మవారి కృపా కటాక్షాలు పొంది తమ మొక్కులు చెల్లించుకున్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించండి

వడమాలపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

వడమాలపేట మండలంలోని దళితులు, గిరిజనుల కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు స్థానిక తహసీల్దార్ జరీనాకు వినతిపత్రం అందజేశారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంకు వెళ్లిన నాయకులు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు తహసీల్దార్ వివరించారు. సానుకూలంగాస్పందించిన తహసీల్దార్ సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. సంఘం కార్యదర్శి వెంకటేష్, హరిబాబు, కృష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పైథాన్ కోర్సు ప్రవేశపెట్టాలని ఎన్‌ఎల్‌ఎస్‌ఏ వినతి

తిరుపతి ఏప్రిల్ 1 ప్రభాత వార్త

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో పైథాన్ ప్రోగ్రామింగ్‌ను ఆప్షనల్/ఎలక్టివ్ కోర్సుగా ప్రవేశపెట్టాలని నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎన్‌ఎల్‌ఎస్‌ఏ) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ ఉపకులపతి టాటా నరసింగరావుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎన్‌ఎల్‌ఎస్‌ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ యోగేశ్వర్, తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), మెషిన్ లెర్నింగ్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి అవసరమని తెలిపారు. పైథాన్ సులభంగా నేర్చుకోగలిగే శక్తివంతమైన ప్రోగ్రామింగ్ భాషగా ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉందన్నారు.ప్రస్తుతం యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ వంటి కోర్సులకు మాత్రమే పైథాన్ పరిమితమైందని, ఆర్ట్స్, కామర్స్, లా, సోషల్ సైన్సెస్ విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వల్ల అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. అందువల్ల అన్ని విభాగాల విద్యార్థులకు ఉపయోగపడేలా పైథాన్‌ను స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ లేదా ఓపెన్ ఎలక్టివ్ కోర్సుగా ప్రవేశపెట్టాలని కోరారు.ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు, రీసెర్చ్, హయ్యర్ స్టడీస్, ఫ్రీలాన్సింగ్ రంగాల్లో మెరుగైన అవకాశాలు పొందగలరని తెలిపారు. ముఖ్యంగా లా, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్ విద్యార్థులకు లీగల్ టెక్, డేటా అనాలిటిక్స్, ఏ ఐ అప్లికేషన్లలో ఇది ఎంతో ఉపయోగకరమని చెప్పారు.రాబోయే విద్యా సంవత్సరంనుంచి పైథాన్ కోర్సు ప్రవేశపెట్టేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి మన్సూర్, కుమార్, అలాగే ఎన్‌ఎల్‌ఎస్‌ఏ నాయకులు చింటూ, సుదీర్, సూర్య పాల్గొన్నారు.

మరణించిన డ్రైవర్ కుటుంబానికి రూ.1.30 కోట్ల ఆర్థిక సాయం

తిరుపతి రవాణ, ఏప్రిల్ 1 ప్రభాత వార్త

మంగళం డిపోలో 08.12.2025న జరిగిన ప్రమాదంలో మరణించిన ఏపీఎస్‌ఆర్టీసీ డ్రైవర్ వి. సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజ్ కింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అధికారులు ఆయన నామినీ వి.వి. భారతి కి మొత్తం రూ.1.30 కోట్ల చెక్కులు అందజేశారు.ఈ మొత్తంలో రూ.1.10 కోట్లు ప్రభుత్వ శాలరీ ప్యాకేజ్ కింద, మరో రూ.20 లక్షలు ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ కింద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం తిరుపతి డిప్యూటీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డీపీటీఓ) కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఎస్‌బీఐ అధికారులు, ఈడీ (ఈ)/విజయవాడ ఆర్.ఆర్.కే. కిషోర్, డిపిటీఓ/తిరుపతి ఎం. జగదీష్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు సుధాకర్ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీఈ వెంకటరమణ, డిప్యూటీ సీటీఎం విశ్వనాథ్, డిప్యూటీ సిఎంఈ బాలాజీ, డిపో మేనేజర్లు సుధాకరయ్య, సురేంద్రకుమార్, పీఓ చాందిని, ఏఓ చంద్రమణి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, చీఫ్ మేనేజర్లు దినకర్, సుధాకర్, శివశంకర్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ జనరల్ మేనేజర్ వాసు తదితరులు, అలాగే ఏపీపీటిడి అసోసియేషన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపు ఘనత చంద్రబాబుదే

టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల

చంద్రగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

పెన్షన్లు పెంచి అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అని టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల అన్నా రు. ఎంఎల్ఏ పులివర్తి నాని ఆదేశాల మేరకు .. బుధ వారం ఏజి పల్లి, ఐతేపల్లి, ఎ్ర లి తి్త వా రి వ ల్లి గ్రామాలలో ఆయన వృద్ధులు, వితంతు వులు, ప్రత్యేక ప్రతిభావంతులకు తమ నివాసాల వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొదట రూ.500/-లుగా వున్న పెన్షన్‌ను అంచెలంచెలుగా పెంచుతూ గత ఎన్నికల సమయంలో రూ.3 వేలుగా వున్న పెన్షన్‌ను రూ.4 వేలకు, ప్రత్యేక ప్రతిభావంతులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచినట్లు వివరించారు. పెరిగిన పెన్షన్లతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబును ఆశీర్వదిసు_్తన్నట్లు తెలిపారు.

సృష్టికి మూలాధారం స్త్రీ

ప్రముఖ యాంకర్ సుమ కనకాల

రామచంద్రాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సృష్టికి మూలాధారం స్త్రీ అని ప్రముఖ యాంకర్ సుమ కనకాల అన్నారు. బుధవారం రాయల చెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించు కుని కుర్తాళం పీఠాధిపతి, శ్రీశక్తి పీఠం వ్యవస్థాపకులు సిద్ధేశ్వరనంద మహాభారతి స్వామి, మంత్ర మహేశ్వరి రమ్యానంద భారతి స్వామిని శ్రీశక్తి పీఠం పురస్కారాన్ని (శక్తి అవార్డు) సుమ కనకాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పీఠం ఆవరణలో వెలసియున్న శ్రీమరకతశక్తి కాళీమాతకు, శ్వేతవారాహి దేవికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆమెను వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించి ధర్మంలోని గొప్ప అనుభూతిని పొందాలని అన్నారు. ప్రతి మహిళ ఒక శక్తి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఠం ఏఓ శ్రీకాంత్, కార్యదర్శి చంద్రశేఖర్, కోఆర్డినేటర్ సుధామయి, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎంఎల్ఏ పులివర్తి నాని



రామచంద్రాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. బుధవారం శాఖమూరి కండ్రిగలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటింటికీ వెళ్ళి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సవ్యంగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ప్రతి నెలా 1వ తేదీనే క్రమం తప్పకుండా చెల్లిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి సంబధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, నాయకులు వసంతకుమార్, సురేష్, ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కాంతమ్మ ఖర్మక్రియల్లో ఎంఎల్ఏ పులివర్తి నాని

రామచంద్రాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

టిడిపి సీనియర్ నాయకుడు తుంగా భాస్కర్ నాయుడు తల్లి కాంతమ్మ ఖర్మ క్రియలకు బుధవారం ఎంఎల్ఏ పులివర్తి నాని హాజరయ్యారు. పాత కందులవారిపల్లిలో ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యాలరెడ్డి కండ్రిగకు మోక్షం

విజయపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

మండలంలోని విజయపురం నుంచి మంగళం మీదుగా వెళ్ల ముత్యాలరెడ్డి కండ్రిగరోడ్డుకు మోక్షం లభించింది. తిరుత్తణి రోడ్డు నుంచి విజయపురం చేరుకోవడానికి వెళ్లరోడ్డు గుంతలమయంగా కావడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉండేది. ఈ విషయమై రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వర్‌ప్రసాద్, మంగళం సర్పంచ్ శాంతి, బీజేపీ నాయకులు యుగం ధర్‌రాజు, కైలాసం యాదవ్, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన ఎన్ఆర్‌జీఎస్ నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. రోడ్డు పనులు పూర్తి కావడంతో గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రీ సర్వేలో భూముల వివరాలు సరి చూసుకోండి - తహసీల్దార్

విజయపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

రీ సర్వేలో భూముల వివరాలను రైతులు సరి చూసుకోవాలని తహసీల్దార్ కిరణ్ పేర్కొన్నారు.



బుధవారం మండలంలోని ఆలపాకం సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో రైతులు భూముల వివరాలను చూసుకుని ఈకేవైసీ చేసుకోవాలని కోరారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో దోషాలు లేకుండా ఉండాలంటే రైతులు సహకరించాలని కోరారు. దోషాలు ఏమైన ఉంటే దానికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులకు చూపి సరి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వం



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై అధికారికంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లుగా, దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యాలతో సమర్థవంతమైన పాలనను అందిస్తోందని తెలిపారు. అటువంటి సమయంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా, అనవసర వివాదాలకు దారి తీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. చివరగా, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని, అభివృద్ధి పథంలో అందరూ భాగస్వాములు కావాలని హరిప్రసాద్ పిలుపునిచ్చారు.

తిరుపతి డివిజన్

మధ్యాహ్నం భోజన కార్మికులకు, స్వీపర్స్‌లకు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మధ్యాహ్న భోజన కార్మికులకు, స్కూలు స్వీపర్స్‌లకు కనీస 26 వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు కె.గోపి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ సమితి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పుత్తూరు ఎంఈవో కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన, పాఠశాల ఆయాల ధర్నా నిర్వహించారు.ఈ సమావేశానికి వాణి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ స్కూళ్ళలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు స్వీపర్స్‌లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు మానుకోవాలని వంటగ్యాస్‌ను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని, విద్యార్థులకు మెస్ బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 3 వేలు మాత్రమే ఇస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి శ్రమకు అనుగుణంగా జీతాలు పెంచాలని,ఇస్తున్న జీతం ఏ మూలకు సరిపోదని చాలడం లేదని కార్మికు వద్ద వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కృష్ణారెడ్డి, రామ తులసి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కె.గీత, నాయకులు భాను, చాముండేశ్వరి, ప్రమీల, సుజాత, అమ్ములు, స్కూలు స్వీపర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కస్తూరి, లత, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విజయభాస్కర్ సేవలు మరువలేనివి : ఎంఈవో

కేవీబీ పురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కేవీబీ పురం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో కాట్రపల్లి పంచాయతీ కాట్రపల్లి దళితవాడలోని మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోళ్ళ విజయభాస్కర్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు లక్ష్మిపతి, రవికుమార్‌లు పాల్గొన్నారు. పలువురు కోళ్ళ విజయభాస్కర్ దంపతులను శాలువలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేవీబీ పురం హెడ్మాస్టర్ సురేష్, ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణయ్య, రాగిగుంటరాఘసందేష్,కేవీబీ పురం ఉపాధ్యాయులు గజేంద్ర, ఏళుమలై, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయంలో పంగుని ఉత్తర పూజ

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పుత్తూరు మండల పరిధిలోని తిరుమలకుప్పం గ్రామంలో వెలసిన శ్రీ అన్నపూర్ణాంబిక దేవి సమేత అగస్తీశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం పంగుని ఉత్తరం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కూడా విశేష పూజలు చేశారు. కొండపై వెలసిన అగస్తీశ్వర స్వామికి అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు. పట్టణంలోని కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో కూడా విశేష పూజలు చేశారు. స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతఓ అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

నేడు శ్రీ అభయ ఆంజనేయ స్వామి హనుమాన్ జయంతి వేడుకలు

సత్యవేడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సత్యవేడు పట్టణంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏప్రిల్ 2వ తేదీ గురువారం వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఇప్పటికే ఆలయం ముస్తాబైంది. ఆలయానికి పూర్తిగా రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించడంతో మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి 10 వరకు స్వామివారికి పాలాభిషేకం, 8 గంటలకు ప్రత్యేక పూజ, హోమం, మహా దీపారాధన జరగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని సందర్శించే భక్తులకు అన్నదానం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు హనుమాన్ ఉత్సవ మూర్తిని పట్టణ పురవీధుల గుండా ఊరేగించనున్నారు. ఈ సారి పంచ లోహాలతో తయారు చేసిన ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తిని భక్తుల దర్శనార్థం ఊరేగిస్తున్నట్లు ఈ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి ధర్మకర్త శ్రీదేవి నాగభూషణం పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్త శ్రీదేవి నాగభూషణం కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్న ప్రాసన

వడమాలపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
వడమాలపేట మండలంలోని తిరుమణ్యం అంగన్‌వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి నెల మొదటి బుధవారం సామాజిక వేడుకల్లో భాగంగా ఆరు నెలలు పూర్తయిన బిడ్డకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి బిడ్డలకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కూడా ఇవ్వాలని సూచించారు. ఇంట్లోనే తయారు చేసిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని తెలియజేశారు. గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడీకేంద్రం ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని ఎంపీడీవో పంపిణీ చేశారు. పౌష్టికాహారంలో భాగంగా మొదటి విడత కోడిగుడ్లు 13 బాల సంజీవని కిట్లులోనిరెండు కేజీలు రాగి పిండి ఒక కేజీ అటుకులు పాలు వేరుశనగ చెక్కి ఖర్జూరం బెల్లము, మూడు కేజీలు బియ్యం ప్యాకెట్లు, ఒక కేజీ కందిపప్పు, అర్థ లీటరు ఆయిల్ పంపిణీ చేశారు. గర్భిణీలు ఈ పౌష్టికాహారాన్ని ప్రతిరోజు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గీతాంజలి, అంగన్‌వాడీ టీచరు నాగమణి స్కూలు ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం, సచివాలయం పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు పాల్గొన్నారు. 25 మందికి ఆధార్‌నమోదు, తిరుమణ్యం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లో తొలి రోజు బుధవారం 25 మందికి నూతన ఆధార్ కార్డులు తీసినట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. వీరందరూ గిరిజనులే కావడం విశేషం. గురువారంకూడా క్యాంప్ కొనసాగుతుందని కార్డు లేని వారు ఖచ్చితంగా తీసుకోవాలని ఆయన కోరారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వో తనిఖీ

వడమాలపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో టి.సెల్వియా తనిఖీ చేశారు. బుధవారం వడమాలపేటకు వచ్చిన ఆమె అన్ని ప్రోగ్రాములకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు.డెలివరీ వార్డు, ల్యాబ్ రూములను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారిసమస్యలు తెలుసుకుని వైద్యం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు హర్షవర్ధన్, సందీప్, సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి, మంజుల, మురళి, ఉమామహేశ్వరి, బాలాజీ, ఫిరోజ్, వెంకటరాజు, జ్యోతీశ్వరి, వసంత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆసరా ఎన్‌టీఆర్ భరోసా: ఎమ్మెల్యే



వడమాలపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ఎన్‌టీఆర్ భరోసా ఎంతో ఆసరా అని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. బుధవారం వడమాలపేట మండలం పూడి పంచాయతీ ఎస్టీకాలనీలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రతినెల 1వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగాపెన్షన్ల పండుగ జరుగుతోందన్నారు. ఏప్రిల్ నెలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 62,60 లక్షల మందికి పింఛన్‌దారులకు రూ.2,724 కోట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ఉపాధ్యక్షుడు ధనంజయలునాయుడు, దాముయాదవ్, శివరాయల్, కుమార్, హేమావతి, లక్ష్మిప్రసన్న, భరత్‌రెడ్డి, ధనశేఖర్, ధర్మతేజ, మురళి, హేమాద్రి, వినోద్, చైతన్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి నిరంతర ప్రక్రియ అవసరం

పట్టణ అధ్యక్షుడు సక్కూరుతో మంత్రి నారా లోకేష్

చంద్రగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతర ప్రక్రియ అవసరమని ఐటి మంత్రి నారా లోకేష్ అన్నారని టిడిపి పట్టణ అధ్యక్షుడు సక్కూరు ధనంజయ రెడ్డి అన్నారు. టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు మంగళగిరిలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమానికి తాను హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం ముగిసిన అనంతరం లోకేష్‌ను కలిసినట్లు వివరించిన ఆయన పార్టీ పురోభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తనకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. చంద్రగిరి పట్టణ అధ్యక్షుడుగా, యూనిట్ ఇన్‌చార్జ్‌గా తన పనితీరుకు అభినందించినట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్‌గా వున్న తనను చంద్రగిరి మండలం, క్లస్టర్ నంబర్ 6కు క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా గౌస్‌భాషా కొనసాగుతుండగా కో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా తనను ఎంఎల్ఏ పులివర్తి నాని నియమించించారని అన్నారు.

పేదరిక నిర్మూలన కోసమే పి-ఫోర్ పథకం : కలెక్టర్

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పేదరిక నిర్మూలన కోసమే పి ఫోర్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. వెంకటగిరి మండలం గుండ్ల సముద్రం గిరిజన వాడలో రాష్ట్ర ప్రభుత్వం, టీవీఎస్ స్వచ్ఛంద సంస్థ వారు 25 గృహాలను గిరిజనుల కోసం నిర్మించిన వాటిని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు బృహత్తరమైన పి4 పథకాన్ని పేదల కోసం అమలు చేస్తున్నట్లు తెలిపారు. గుడిసెలో ఉన్న గిరిజనులు పి4 పథకం వల్ల నేడు పక్కా భవనాల్లోకి వచ్చారని తెలిపారు. దారిద్ర రేఖ కొద్దిగా ఉన్న వారందరినీ పి-ఫోర్ పథకం ద్వారా బంగారు కుటుంబాలుగా మారుస్తారని తెలిపారు. ఈ గిరిజన వాడలో రోడ్లు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. గిరిజనుల జీవితాల్లో టీవీఎస్ సంస్థ వారు సొంత ఇల్లు నిర్మించి వెలుగు నింపారని తెలిపారు. గిరిజనులకు చీర పంచాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భాను ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాదరావు, తహసిల్దార్ నరసింహారావు, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఎంపీపి రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, పప్పు చంద్రమౌళి రెడ్డి, నాయకులు మురళి గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రత్యేక అధికారికి సన్మానం

నాయుడుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సూళ్లూరుపేట ఆర్డీవో వి. దేవేందర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆర్డిఒ వి.దేవేందర్‌రెడ్డి బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు టిడిపి నేత నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మున్సిపల్ ప్రత్యేక అధికారిగా వి.దేవేందర్‌రెడ్డి బాధ్యతలు

నాయుడుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సూళ్లూరుపేట ఆర్డీవో వి. దేవేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మార్చి 18వ తేదీ మున్సిపాలిటీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సూళ్లూరు పేట ఆర్డీవో దేవేందర్‌రెడ్డి నాయుడుపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, సక్రమంగా తాగునీటి సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్, ఫజులుల్లా, మేనేజర్ ఉరుకుందమ్మ తదితరులు ప్రత్యేక అధికారి, ఆర్డీవో దేవేందర్ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సర్పంచ్‌లను సన్మానించిన ఎంపీపీ

దొరవారిసత్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : దొరవారిసత్రం ఎంపీడీవో కార్యాలయం నందు ఈ నెల 2 తేదీకి సర్పంచులు పదవీ కాలం ముగియడంతో మండలంలోని 22 పంచాయతీ సర్పంచ్లను మండల వైస్ ఎంపీపీ దువ్వూరి గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సర్పంచులు అన్ని గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, మండల తహసీల్దార్ శైలు కుమారి, మండల జడ్పిటిసి రమేష్, 22 పంచాయతీల సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

వాహనదారులు విజ్ఞప్తికి స్పందించిన టోల్ ప్లాజా

దొరవారిసత్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని మావుళ్ళపాడు దాబా వద్ద రోడ్డుపై అధికంగా పేరుకుపోయిన మట్టిని తొలగించాలని టోల్ ప్లాజా మేనేజర్‌కు మోటార్ సైకిల్ వాహనదారులు విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించిన మేనేజర్ జెసిపి సహాయంతో డాబాల వద్ద హైవేపై పేరుకుపోయిన మట్టిని తొలగించడంతో మోటార్ సైకిల్ వాహనదారులు హర్షం వ్యక్తం వెంటనే స్పందించిన మేనేజర్ పలు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

వాకాడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వాకాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ రథమును మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ సూచనల మేరకు స్వచ్ఛ రథమును మండల టిడిపి కన్వీనర్ మధు రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాలలో స్వచ్ఛ రథం తిరుగుతూ ప్లాస్టిక్‌ను తీసుకొని ప్రత్యామ్నాయంగా ప్రొవిజన్స్ గాని, నాగార్జున గాని ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పని వెనకాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాడని నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి, అరుణ్ కుమార్, రమణయ్య, మండల పరిషత్ ఏఓ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, సిబ్బంది, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆచార్య భరద్వాజ్ సేవా సంస్థ ఆర్థిక సహాయం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కోటపోలూరు గ్రామానికి చెందిన మునీంద్ర భవన నిర్మాణం పనులు చేస్తుండగా మార్చి 25వ తేదీన ప్రమాదవశాత్తు భవనంపై నుండి కింద పడి తలకు బలమైన గాయాలు కావడంతో బ్రెయిన్ డెడ్ అయింది వారి కుటుంబ సభ్యులు అవయవ దానానికి సహకరించడంతో మునీంద్ర గుండెను, నేత్రాలను, కిడ్నీలను, ఊపిరితిత్తులను, కాలేయమును, చర్మమును దానం చేశారు తద్వారా ఎనిమిది మంది పైగా అవయవాలు ఉపయోగపడి వారి జీవితాలలో వెలుగులు నింపాయి తమ కుటుంబ సభ్యుడు మరణించిన తన అవయవాలను ఎనిమిది మందికి ఉపయోగపడేలా కుటుంబ సభ్యులు అవయవ మార్పిడి సహకరించారు. మునీంద్ర కుటుంబ సభ్యులకు ఆచార్య భరద్వాజ్ సేవా సంస్థ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజవర్ధన రెడ్డి, భాస్కర్ బాబు, ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రామాయణం పోటీలు నిర్వహించారు ఐరిస్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి నాగమణి చరణ్ కు ప్రథమ బహుమతి లభించింది విశ్వహిందూ పరిషత్ సభ్యులు రాధాకృష్ణ, సుంకర ప్రతిమ చరణ్ కు బహుమతులు అందజేశారు.

వైభవంగా చండీయాగం

సూళ్లూరుపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం నందు బుధవారం పౌర్ణమి సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి ప్రసన్న లక్ష్మి పర్యవేక్షణలో చండీయాగం వైభవంగా నిర్వహించారు. చండీయాగాని ఉభయ కర్తలుగా శ్రీసిటీ ఎండి సన్నారెడ్డి రవీందర్‌రెడ్డి మమత దంపతులు వ్యవహరించారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

సూళ్లూరుపేట ఏప్రిల్ 1 ప్రభాతవార్త సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని బొగ్గుల కాలనీలో బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పెన్షన్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే విజయశ్రీకి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎస్ సి ఎస్ చైర్మన్ ఎజీ కిషోర్, సురేష్, నలజామ్ రాము దంతాల రవి తదితరులు పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ రేట్లు పెంచండి

చిట్టమూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మరియు స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి పారితోషికం రేట్లు పెంచి ఇవ్వాలని ఏపీఎస్పిఎల్టిడబ్ల్యూఏ అధ్యక్షులు తలారి శేషయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం తిరుపతిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొనే వారికి 25 శాతం పారితోషకాన్ని పెంచి ఇచ్చేలా 2023లో అమలైన ఇంటర్మీడియట్ మండలి నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం రేట్లు పెంచి ఇవ్వాలన్నారు.

విద్యాప్రకాశానందగిరి స్వామి విగ్రహానికి శతశంఖాభిషేకం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: స్వర్ణముఖీతీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. బుధవారం నుంచి ఆశ్రమంలో ధార్మిక కార్యక్రమాలు, ఆశ్రమ పీఠాధిపతుల ప్రసంగాలు ఏర్పాటు చేసారు. బుధవారం నాటి సభను పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి ధార్మిక ఉపన్యాసంతో శ్రీకారం చుట్టారు.శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో స్వర్ణముఖి తీరాన వెలసిన దివ్య ఆశ్రమం శుకబ్రహ్మాశ్రమం.ఈ ఆశ్రమ వ్యవస్థాపకులు సుమారు 30సంవత్సరాల పాటు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహించారు.అంతేకాక విద్యాప్రకాశా నందగిరి స్వామి ఆశ్రమాన్ని స్థాపించటమే కాకుండా గీతకు సరికొత్త నిర్వచనంగా పండిత పామరులకుఅర్థమయ్యే రీతిలో 'గీతామకరందాన్ని' అన్ని భాషల్లో ముద్రించి తన ముద్రను వేసుకున్నారు. అంతేకాక దేశ వ్యాప్తంగా గీతా యజ్ఞానలను నిర్వహించి ఆశ్రమ కీర్తి ప్రతి ష్టలను ఇనుమడింపజేశారు. వాడుక భాషలో ప్రసంగాలు లక్షలాది మందిని ఆకట్టుకున్నాయి. జీవితసత్యాన్ని ఎంతో చక్కగా వివరించే ఆశ్రమ వ్యవస్థాపకులు ఏర్పేడు ఆశ్రమ వ్యవస్థాపకులు మలయాళ స్వామి శిష్యుల్లో ఒకరు. ఆయన స్థాపించిన శుకబ్రహ్మాశ్రమంలో అన్ని వసతులతో పాటు కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసిన సామాన్య జనాలకు కంటి చూపును ప్రసాదించటంలో విజయంసాధించారు. ఆయన శిష్య పరంపరలో ఒకరైన విద్యాస్వరూపానందగిరి స్వామి సుమారు 28 సంవత్సరాల పాటు ఆశ్రమాన్ని కంటికి రెప్పలా కాపాడారు. ఆయన 95వ దశకంలో ఆశ్రమ బాధ్యతల్ని సమర్థులైన, సంపూర్ణానందగిరిస్వామికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలో బుధవారం నాటి కార్యక్రమాలు నిర్వహించారు.

పాలరాతి విగ్రహానికి షోడషాభిషేకాలు:

ఆశ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవం విద్యా ప్రకాశానందగిరి స్వామి జన్మదిన సందర్భంగా పాలరాతి విగ్రహానికి బుధవారం మొదట పీఠాధిపతులు విద్యాస్వరూపానందగిరి స్వామి, పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామిల పర్యవేక్షణలో నిర్వహించారు.మొదట సంకల్ప పూజలను నిర్వహించారు. తరువాత స్వామి పాలరాతి విగ్రహానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. సకల లోక కళ్యాణం కోసమే ఆశ్రమంలో పూజలునిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వివరించారు 113వ జన్మదిన సందర్భంగా అష్టోత్తర శత శంఖ కలాభిషేకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంపూర్ణానందగిరిస్వామి సారథ్యంలో పాలరాతి విగ్రహం వేద మంత్రాలను పఠిస్తూ పూజలు నిర్వహించారు.స్వామి విగ్రహానికి విశేషపుష్పలంకారాన్ని నిర్వహించారు. దూపదీప నైవేద్యాలు అందించారు. కార్యక్రమాల్లో విద్యాస్వరూపానందగిరి స్వామి, సంపూర్ణానందగిరిస్వామి, ఆశ్రమానికి చెందిన బ్రహ్మాచారి విజయానందస్వామి, పాల్గొన్నారు. ఆశ్రమ కార్యక్రమాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు, దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు హాజరయ్యారు. విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ కిరణ్‌కి ఉత్తమ తల్లిదండ్రుల అవార్డు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన డాక్టర్ సి.విద్యావతి, డాక్టర్ ఇ.కిరణ్‌కుమార్‌లను శ్రీ వినాత్నం స్థంభరత్న పాఠశాల ఉత్తమ తల్లిదండ్రులుగా పురస్కరించారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో దీర్ఘకాలం వైద్యరంగంలో తమ విశేష సేవలందించి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి ప్రశంసలందుకున్న డాక్టర్లు తమ బిడ్డను బాధ్యతగా పెంచుతూ చక్కటి విద్యను అందించే విద్యాసంస్థలో విద్యాబుద్దులకు వదలిపెట్టారు.అయితే తమ బిడ్డ చదువు పట్ల ఎంతో శ్రద్ధచూపే వారు తల్లిదండ్రులుగా తమ బాధ్యతలను విస్మరించకుండా పర్యవేక్షించటంతో 'ఉత్తమ తల్లిదండ్రుల అవార్డును పాఠశాల ప్రకటించి అందించారు. డాక్టర్ విద్యావతి,కిరణ్‌ల కుమార్తె ఇ.మనోజ్ఞకిరణ్ 4వ తరగతి చదువుతోంది. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కరోనా కాలంలో డాక్టర్ కిరణ్‌కుమార్ విశేష సేవలందించారు. బంధువులు సైతం చూడని తరుణంలో డాక్టర్ కిరణ్‌కుమార్ పర్యవేక్షణాధికారిగా సేవలందించారు. ఇక్కడ కరోనా రోగులకు వైద్యపరీక్షలతో పాటు ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు,ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసి సేవలందించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వారిద్దకిరి బదలి నజరాన లభించింది. శ్రీకాళహస్తిలో నేటికి సేవలందిస్తూ ప్రజల ప్రసంశలందుకుంటున్న వారు తమబిడ్డ భవిష్యత్తు బాధ్యతన ఎంత బిజీగా ఉన్నా విస్మరించకుండా పర్యవేక్షించటంతో వారికి ఉత్తమ తల్లిదండ్రుల అవార్డు లభించింది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : గంజి మాధవయ్య

పుత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య అన్నారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని వేపగుంట గ్రామంలో ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త మృతి చెందిన తర్వాత నెల నుంచే వితంతువులకు కొత్త పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని, గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరవ బాలాజీ, హేమంత్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.శేఖర్‌నాయుడు, కో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఎం.ఎస్.కవిత, నాయకులు కోటయ్యనాయుడు, బాబునాయుడు, బుజ్జిబాబు, మోహన్‌దాసు, ప్రభాకర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేట డివిజన్

ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

నాయుడుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండలంలోని మేనకూరు పంచాయతీలో గల పాలేపోలం గిరిజన కాలనీ, మేనకూరులోని జనార్దన్ రెడ్డి కాలనీల్లో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీకు ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో మేనకూరు పంచాయతీలో పెన్షన్‌లు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఏపి రెసిడెంటిల్ జూనియర్ కళాశాలలోని ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీఆర్జేసీ సెట్ జిల్లా కన్వీనర్ అయినా డాక్టర్ పి. రమాదేవి ఒక ప్రకటనలో తెలియజెసారు. నాగార్జున సాగర్‌లోని డిగ్రీ కళాశాలలోని బిఏ (40), బి. కామ్ (60), బి ఎస్ సి (120), వేంకటగిరి జూనియర్ కళాశాలలో ఎంపిసి (60), బై పి సి (40), ఎంఈసి (30) సీట్లకై ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మరిన్ని వివరాలకై గురుకుల వెబ్సైటుని సందర్శించగలరు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి నెల ఒకటో తేదీ పేదలకు పెన్షన్స్ పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మండలం చింతగుంట గిరిజన కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ సూర్యోదయంతోనే లబ్ధిదారుల ఇంటికి పెన్షన్లు తీసుకొచ్చి ఇస్తున్నట్లు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం లో పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు. పేదల కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు మురళి గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు కూలిన అక్రమ కట్టడాలు

- మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

నాయుడుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: స్వచ్ఛందంగా తొలగించమని నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా నిర్లక్ష్యం వహించిన యాజమానులకి దోజర్‌తో కమిషనర్ సమాధానం చెప్పారు. ప్రమాదం పొంచి ఉందని వార్తల ద్వారా మొత్తుకున్నా ప్రభుత్వ నియమ నిబంధనలకు సవాల్ విసిరారు. సిఫార్సులతో కాలయాపన చేస్తూ రోజులు పొడగించే వారికీ.. కూల్చివేత కనువిప్పు కావాలని, ప్రజా సంకల్పమే బలమైందని మరోసారి రుజువయింది. అక్రమంగా మున్సిపల్‌కి సంబంధించిన ఆస్తులను మరియు సంబంధిత స్థలాలను ఆక్రమించాలనుకుంటే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ ఈ సందర్భంగా తెలియజేశారు. నాయుడుపేట మున్సిపల్ పరిధిలో కొన్ని కొన్ని స్థలాలను ఆక్రమించడం లేటెస్ట్ ఫ్యాషన్‌గా మారిందని ఇలాంటి కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారు ఏంటి ఒయరైనా సరే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : జిల్లా కలెక్టర్

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ విద్యార్థులకు తెలిపారు. పట్టణాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తిరుపతి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులతో పాటు క్యూలో వెళ్లి అన్నం పెట్టించుకుని తిని రుచి చూశారు. మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారికి తెలిపారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ భాను ప్రకాష్ రెడ్డి, డిఇఓ కెవిఎన్ కుమార్, డిప్యూటీ డియో సనత్ కుమార్, తాసిల్దార్ నరసింహులు తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డితో... నేదురుమల్లి భేటీ

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. తిరుపతిలోని ఆయన నివాస గృహంలో పెద్దిరెడ్డిని నేదురుమల్లి కలిశారు. పలు రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు.

జన్ విశ్వాస్ సవరణ బిల్లుకు వైసిపి మద్దతు : ఎంపీ

వెంకటగిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: జన్ విశ్వాస్ సవరణ బిల్లుకు వైసిపి పూర్తి మద్దతు ఇస్తుందని ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. చర్చలో పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. వివిధ చట్టాలలో ఉల్లంఘనలను చేర్చి అమలు వ్యవస్థను బలోపేతం చేయడం మంచి చర్యేనని పేర్కొంటూనే, చిన్న, పెద్ద ఉల్లంఘనల మధ్య స్పష్టమైన తేడా లేకపోతే అమలులో అసమానతలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జైలు శిక్షల స్థానంలో ఎక్కువగా నగదు జరిమానాల విధానం తీసుకురావడం వల్ల కొన్ని సందర్భాల్లో నిరోధక ప్రభావం తగ్గే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా భద్రతకు సంబంధించిన కీలక ఉల్లంఘనల్లో కఠిన చర్యలు అవసరమని స్పష్టం చేశారు. నియంత్రణ వ్యవస్థలు బలోపేతం కావడం, నేరాల నమోదులో పారదర్శకత పెరగడం సానుకూలమేనని చెప్పినా, అవి సమర్థవంతంగా పనిచేయాలంటే బలమైన డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థలు అవసరమని అన్నారు. విచారణ, తీర్పు, అమలు అధికారాలు ఒకే వ్యవస్థలో కేంద్రీకృతమైతే న్యాయసూత్రాలపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. సముద్ర, పోర్టు, షిప్పింగ్ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. అయితే తీవ్రమైన మోసాలకు సంబంధించి క్రిమినల్ శిక్షలు లేకపోతే బాధ్యత తగ్గే ప్రమాదం ఉందని సూచించారు.

మాట తప్పడు, మడమ తిప్పడు,పేదలను మరువరు!

గాలి సారధ్యంలో పెన్షన్లు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజుకు 18గంటల పాటు పని చేస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని మారుమూల గ్రామంలో నిరుపేదలకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ ను పంపిణి చేసారు.ఈ సందర్భంగా చలపతి నాయుడు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి చేపడుతున్న పథకాలకు సంబంధించి ప్రజల్లో విశేష స్పందన ఉందన్నారు. ఎన్ని కష్టాలొచ్చినా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మాటతప్పక, మడప తిప్పక ఇచ్చిన మాటను మరువక ఒకటవ తేది నాడు పొద్దుపొడవక ముందే పెన్షన్‌ను అందిస్తున్నారన్నారు. అంతేకాక విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు.

6వ తేది నుంచి మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంగా దండి మార్చ్ 2.0

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త భారతరత్న డా. ఏపిజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వం లో, దేశ ప్రజల్లో మాదక ద్రవ్యాల పట్ల చైతన్యం కలిగించాలనే దృఢ సంకల్పంతో "వైబ్రేంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దండి మార్చ్ 2.0ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ్ కలాం తెలిపారు. స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ నందు ఏప్రిల్ 6 నుండి ప్రారంభమగు దండి మార్చ్ 2.0 సైకిల్ యాత్ర గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశ యువతలో డ్రగ్స్ పట్ల సరైన అవగాహన కల్పించడం ప్రాముఖ్యమని, డ్రగ్స్ వల్ల దేశ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడు తుందని, దేశ భక్త గల ప్రతి ఒక్కరూ దీనిని నివారించాల్సి న బాధ్యత మనందరిపై ఉందని ప్రకటించారు. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజల్లో చైతన్యం నింపిన మహాత్మా గాంధీ, సబర్మతి ఆశ్రమం నుండి దండి గ్రామం వరకు 240 మైళ్లు (386 కిలోమీటర్లు) ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన చరిత్రను తలుచుకుంటూ, ఆ స్ఫూర్తితో నేడు డ్రగ్స్ పై ప్రజా చైతన్యంగా దండి మార్చ్ 2.0గా ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 22 వరకు 17 రోజుల పాటు ఏడుగురు టీమ్ మెంబర్స్ 1000 కిలోమీటర్లు 13 జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుండి ప్రారంభమై ఆంధ్ర యూనివర్సిటీ వైజాగ్ వరకు నిర్వహించి గితమ్ యూనివర్సిటీలో ముగింపు కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ యాత్రకు రాష్ట్ర ఈగల్ టీమ్ నిర్వాహకులు ఐజి ఆర్. రవికృష్ణ నాయకత్వంలో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర ద్వారా లక్ష మంది యువతతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర కన్వీనర్ పిప రవిరాజు, ఈగల్ టీమ్ సిఐ, ప్రసాద్, వైబ్రేంట్స్ ఆఫ్ కలాం కోఆర్డినేటర్ దిలీప్ కుమార్, సైక్లింగ్ సభ్యులు యశోపు, వెంకటేష్, పెద్దిరెడ్డి, కోటలింగయ్య, ఇతరులు పాల్గొన్నారు.

అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ అధికారులు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని కొత్తపాలెం గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ స్వాతంత్రం రాక మునుపు నుండి మా పూర్వీకులు సాగు చేసుకుంటున్న భూములపై మాకు హక్కు కల్పించాల్సింది పోయి, మా పూర్వీకుల పేరుపై ఉన్న భూముల వివరాలను అడంగల్ రికార్డులలో తొలగించి, ఎవరైతే సదరు స్థలాలను ఆక్రమించి ప్రహరీలను నిర్మించారో వారికే రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని రేణిగుంట మండలం, కొత్తపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తురాలు తులసి మాట్లాడుతూ 2005 సంవత్సరం నుండి కొత్తపాలెం గ్రామంలో మా పూర్వీకుల భూములకు సంబంధించి మాకు హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మా గ్రామానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై అసైన్డ్ భూమిని పట్టా భూమిగా మార్పు చేసి పాసుబుక్కులు మంజూరు చేయడం దారుణమని, ఈ విషయాలను మీడియాకు తెలపడంతో ఎంతో బాధ్యతగా వ్యవహరించాల్సి న ఒక విలేజ్ రెవెన్యూ అధికారి తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. 2005 నుండి 2007 వరకు మా గ్రామానికి సర్పంచ్ గా వ్యవహరించిన కమటం సుబ్రహ్మణ్యం కూడా మా పూర్వీకుల భూములకు సంబంధించి ఎటువంటి బదలాయింపులు చేయలేదని, పంచాయతీలో తీర్మానాలు కూడా చేయలేదని అఫిడవిట్ ఇచ్చారన్నారు. 1963లో చిత్తూరు జిల్లా ఈనాం అసిస్టెంట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఇనాం దారుడు ఎక్కడ ప్రత్యక్షంగా వ్యవసాయం చేసినట్లుగా దాఖలాలు లేవని కొత్తపాలెం రెవెన్యూ విలేజ్ ఖాతాలలో గ్రామానికి చెందిన వారు వ్యవసాయం చేసినట్లుగా తమరు విచారణ నివేదికలో పొందుపరిచారన్నారు. అయితే వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సి న భూమిని నేడు రోడ్డుకు పక్కనే ఉండడంతో కొంతమంది ఇదే అసైన్డ్ భూమిని పట్టా భూమిగా రికార్డులలోకి మార్పు చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం మొదలు పెట్టేసారన్నారు. ఈ రియల్ ఎస్టేట్ భూమి దాదాపు 11 ఎకరాలలో ఉండగా ఇందులో ప్రభుత్వ భూమి ఎ1.06 సెంట్లు ఉందని, దీనిపై తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమి అని తెలిసేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారని తెలిపారు. అయితే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా సూచించబడే బోర్డులను తయారు చేసుకొని ఆక్రమిత స్థలం వద్దకు వెళ్ళగా అధికారులను లోపలికి రానివ్వకుండా ప్రహరీకు ఉన్న గేటుకు తాళం వేసేసారన్నారు. విలేకరులసమావేశంలోపి.మునిరెడ్డి, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, రాధా, సురేష్ పాల్గొన్నారు.

సీతారాములకు వేడుకగా ఊంజల్‌సేవ

తిరుపతి,ఏప్రిల్ 1(ప్రభాతవార్త: తిరుపతి పెద్దకాపు వీధిలో వెలసిన శ్రీరామ భజన మందిరంలో నవమి ఉత్సవాల్లో బుధవారం సాయంత్రం సీతారాము లకు ఊంజల సేవ కడు రమణీయంగా నిర్వహిం చారు. స్థానికులు ఈ ఊంజల సేవలో పాల్గొని సీతారాము లను దర్శించి మొక్కులు చెల్లించుకున్నా రు. మల్లవరం నారాయణ రెడ్డి పెల్లేటి శర్వాణి దంపతులు ఊంజల సేవలో ఉభయదారుల వ్యవహరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, తొండము నాటి చంద్రశేఖర్ రెడ్డి , తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ,విజయమ్మ ,మల్లవరం నారాయణరెడ్డి ,పెల్లేటి శర్వాణి ,మల్లవరం వంశీనాథరెడ్డి ,మల్లవరం చరిత ,లోక ప్రభాకర్ నాయుడు,లక్ష్మ మ్మ ,ముని కృష్ణయ్య, తదితర భక్తులు పాల్గొన్నారు .

సమస్యలపై తుడా ఛైర్మన్‌కు వినతి

తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో వ్యాపారులు, దుకాణా దారులు ఎదుర్కొంటున్న సమస్య లను బుధవారం ఉదయం తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.తిరుమలలో సంవత్సరాల తర బడి వ్యాపారాలు చేసుకుం టు న్న ఎ లువురు తమకు కేటాయిం చినదుకాణాలకుసంబంధించిన స మస్య లపై తుడ ఛైర్మన్, ,టిటి డి బోర్డు సభ్యుడు దివాకర్ రెడ్డిని కలిసి వివరించారు.దుకాణాల కేటాయింపు, అద్దె లు,ఇతర సంబంధిత అంశాలపై తమ సమస్యలను తెలియజేశారు.దివాకర్ రెడ్డి సమస్యలను శ్రద్ధగా విని,సంబంధిత అధికారులతోచర్చించిపరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తిరుమల వ్యాపారులు తెలిపారు.

భారతీయ జ్ఞాన వ్యవస్థలపై గ్రంథావిష్కరణ

యూనివర్సిటీ(తిరుపతి), ఏప్రిల్ 1ప్రభాతవార్త: దేశీయ జ్ఞానం సాంస్కృతిక అధ్యయనాల రంగంలో ఒక ముఖ్యమైన విద్యా కృషిగా, ప్రొఫెసర్ బి.ఎన్. నీలిమ రచించిన గ్రంథం బుధవారం విడుదలైంది. కమ్యూనికేషన్ జర్నలిజం విభాగంలోని ప్రొఫెసర్‌గా ,సెంట్రల్ నెట్‌వర్కింగ్ ఫెసిలిటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న ఆమె రచనను వెస్ట్‌విల్లే పబ్లిషింగ్ హౌస్ ప్రచురించింది. 340 పేజీల ఈ గ్రంథాన్ని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక విద్యా చర్చలతో సమన్వయం చేయాల్సి న అవసరాన్ని ప్రతిపాదించింది. ఈ పుస్తకం భారతీయ జ్ఞాన వ్యవస్థలకు సంబంధించిన సమగ్ర , సులభమైన పరిచయాన్ని అందిస్తూ, ముఖ్యంగా ప్రారంభస్థాయి విద్యార్థులు ,యువ పాఠకుల కోసం రూపొందించబడింది. ఇందులో వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు; భారతీయ తత్వశాస్త్రం; ప్రాచీన శాస్త్ర, గణిత విభాగాలలోని కృషులు; కళలు ప్రదర్శనా కళలు; భాష మరియు సాహిత్యం; గురుకుల విద్యా విధానం; పర్యావరణ జ్ఞానం , స్థిరమైన ఆచరణలు ఉన్నాయన్నారు. రచయిత చేసిన కృషిని ఉపకులపతి ఆచార్య ఉమ ప్రశంసిస్తూ అభినందించారు.

తిరుపతిలో కోర్ట్‌యార్డ్ బై మారియట్



తిరుపతి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: యాత్రికులకు, ప్రయాణికులకు, విహార యాత్రికులకు 130 గదులతో కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ తిరుపతిలో ప్రారంభ మైంది. కోర్ట్‌యార్డ్ బై మారియట్ అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాలలో తిరుపతిలో స్వాగతిస్తుంది. తిరుపతి రైల్వే స్టేషన్ నుండి 15 నిమిషాల ప్రయాణ దూరంలో ,తిరుపతి విమానాశ్రయం నుండి 20 నిమిషాల ప్రయాణ దూరంలో ఉంది. "అధిక డిమాండ్ ఉన్న గమ్యస్థానాలలో ఉనికిని విస్తరిస్తూ, మార్కెట్లలోకి ప్రవేశించింది. గదులు ,సూట్‌లు అందుబాటు ధరల్లో లభిస్తుంది. ఈ హోటల్‌లో ఫిట్‌నెస్ సెంటర్ కూడా ఉంది.

టౌన్ బ్యాంక్ ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తాం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ సుమారు 107 సంవత్సరాల ఘనచరిత్ర కలిగినదని, ఎన్నడూ లేని విధంగా బ్యాంకు ఉద్యోగుల న్యాయబద్ధమైన పిఆర్‌సి అమలు కోసం ఉద్యోగుల నుండి ప్రస్తుత పాలకమండలి చైర్మన్ రూ.50 లక్షల రూపాయలు డిమాండ్ చేయడం, రూ. 35 లక్షలకు డీల్ కుదిరినా తీర్మానం చేయకపోవడంతోనే బ్యాంకు ఉద్యోగులు నిరసనలు, ధర్నాలు, బాట పట్టారని మాజీ తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పులుగోరు మురళీ కృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ బ్యాంకు కార్యవర్గ సభ్యులతో కలిసి మాట్లాడుతూ 2007 నుండి 2019 వరకు దాదాపు 12 సంవత్సరాల 6 నెలల కాలం చైర్మన్‌గా వున్నానని, తాను ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవోలు తీసుకొచ్చి డిఎలు, ఐఆర్, ఖాతాదారులకు డివిడెంట్లు ఇలా అనేక సంస్కరణలను చేశానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ పాలకవర్గం సభ్యులు పొన్నాల చంద్ర, రెడ్డి సుధాకర్ రెడ్డి, రామ్మూర్తి రాయల్, దేవరాజులు, మెహబూబ్ భాష, ముని రామిరెడ్డి, నాగ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం అన్నీ గ్రామాలకు విస్తరిస్తాం

– ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

– కంబాకంలో ఎమ్మెల్యే పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

వరదయ్యపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు విస్తరిస్తా మని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం వరద య్యపాలెం మండలం కంబాకం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్ పంపిణీ చేశారు. అనంతరం వరదయ్యపాలెం నుండి కంబాకం వరకు రూ.33 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. తదుపరి మెయిన్ రోడ్డు నుండి గోవర్ధనపురం హైస్కూల్ వరకు రూ.7.00 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా హైస్కూల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం, కిచెన్ షెడ్ కొరత ఉండడం గుర్తించారు. వెంటనే జిల్లా కలెక్టర్, డిపిఓలకు ఎమ్మెల్యే ఫోన్ చేసిపాఠశాలకుప్రహరిగోడ,కిచెన్‌షెడ్‌ఆవశ్యకతనువివరించి,వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.

– ఎంపీడీవో గైర్హాజరుపై ఎమ్మెల్యే ఫిర్యాదు..

బుధవారం ఉదయం వరదయ్యపాలెంలో జరిగిన పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంపీడీఓ గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, డీపీఓలకు ఫోన్ చేసి ఎంపీడీఓ పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరుకాక పోవడం పై ఫిర్యాదు చేశారు.

– టిడిపి నేత శ్రీనివాసులకు ఎమ్మెల్యే పరామర్శ

గుండె సమస్యతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వరదయ్యపాలెం తెలుగుదేశం పార్టీ నేత శ్రీనివాసులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం పరామర్శించారు. శ్రీనివాసులు తాజా ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంబాకం సర్పంచ్ దీప, టీడీపీ నాయకులు మురళి నాయుడు, ఎస్‌సి సెల్ రమణయ్య, చెంగయ్య, కోటేశ్వరరావు, హరిప్రసాద్ చౌదరి, బాలరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ రాయల్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తడ శ్రీను, అన్నీ శాఖల డీఈలు, ఏఈలు, అధికారులు అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతిపై వైసీపీ ద్వంద వైఖరి బయటపడింది

– తెదేపా తిరుపతి జిల్లా మాజీ అధికార ప్రతినిధి డా, ఎస్ నాగరాజు

వరదయ్యపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి అంతరాత్మలో దాగివున్న అభిప్రాయాన్ని బుధవారం పార్లమెంటు సాక్షిగా బయటపడిందని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి డా,ఎస్. నాగరాజు వాపోయారు. 5 కోట్ల మంది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కలలు కన్నా రాజధాని అమరావతి అని అటువంటి అమరావతికి 2015 సంవత్సరంలో అసెంబ్లీ సాక్షిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేసిందని ఇప్పుడు మాట మార్చి అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలోనే భిన్న స్వరాలు వినిపించడం మంచిపద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

వడదెబ్బతో ఓజిలి రవి మృతి

వరదయ్యపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త మండలం చెన్నవారిపాలెంలో ఓజిలి రవి (48) అనే కూలీ

వడదెబ్బతో మృతి చెందిన సం ఘటన మంగళవారం రాత్రి జరి గింది. కుటుంబ పోషణ నిమిత్తం మంగళవారం ఉదయం కూలీ పనులకు వెళ్లిన ఓజిలి రవి ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బ సోక డంతో అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు వేడుకుంటున్నారు.

స్విమ్స్ యూరాలజి విభాగం ఆధ్వర్యంలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్సలు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యురాలజీ విభాగం ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో స్విమ్స్ యురాలజీ విభాగానికి రాష్ట్రం నలుమూలల నుంచి, సరిహద్దు రాష్ట్రాల జిల్లాల నుండి చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, వేల సంఖ్యలో ఇక్కడ యూరాలజీ ఆపరేషన్‌లు జరుగుతున్నాయని, అందులో చాలా వరకు క్లిష్టమైన, అరుదైనా ఆపరేషన్‌లు ఉంటాయి. ఇటీవల కాలంలో యూరాలజీ విభాగం నందు మూడు అరుదైన శస్త్ర చికిత్సలు జరిగాయని, తిరుపతి జిల్లా ఐతేపల్లికి చెందిన 49 ఏళ్ళ మధ్య వయస్కునికి కిడ్నీలో క్యాన్సర్ తో పాటు రాళ్ళు తయారయితే స్విమ్స్ యురాలజీ విభాగం వారిని సంప్రదించండం జరిగిందని, వైద్యులు పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమని, ఇతనికి మల్టిపుల్ మినిమల్లీ ఇన్వేసిస్, నెఫ్రాన్ స్పేరింగ్ సర్జరీ పద్ధతుల్లో రాయిని, కిడ్నీలో క్యాన్సర్ ఉన్న భాగాన్ని ఒకేసారి ఎండోస్కోపి, లాపరోస్కోపిక్ అనే క్లిష్టమైన సర్జరీల ద్వారా తొలగించి కిడ్నీని కాపాడడం జరిగింది. గతంలో ఇలాంటి సమస్యలకు పూర్తి కిడ్నీని తొలగించాల్సి వచ్చేదని, ఈ ఆపరేషన్ అనంతరం పేషెంట్ మూడు రోజుల్లోనే కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అదే విధంగా శ్రీకాళహస్తికి చెందిన 7 సంవత్సరాల బాలుడికి వృషణాల క్యాన్సర్‌తో స్విమ్స్ యురాలజీ విభాగానికి రావడం జరిగిందని, సంబంధిత నిర్ధారణ పరీక్షలు తర్వాత టెస్టిస్‌తో క్యాన్సర్‌ను మాత్రం తొలగించి మిగతా టెస్టిస్ ను కాపాడడం జరిగిందని దీని వలన భవిష్యత్తులో కలిగే సంతానోత్పత్తి సమస్యలను నివారించగలిగారు. మదనపల్లికి చెందిన 19 ఏళ్ల యువకునికి టెస్టిస్ లో ట్యూబర్ కులోసిస్ గడ్డ వస్తే జబ్బు పడ్డ భాగాన్ని మాత్రం ఆపరేషన్ ద్వారా తొలగించి మిగిలిన టెస్టిస్‌ని కాపాడడం జరిగిందని తెలియజేసారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ మాట్లాడుతూ ఇటువంటి అత్యంత అరుదైన శస్త్ర చికిత్సలను నిర్వహించిన స్విమ్స్ యూరాలజీ విభాగాధిపతి డా. అనిల్ కుమార్, ఇతర వైద్యులను అభినందిస్తూ యూరాలజీ విభాగంలో తరచుగా ఇలాంటి అరుదైన, అసాధారణ ఆపరేషన్లు జరుగుతుంటాయని ఇవన్నీ డాక్టర్ యన్. టి. ఆర్ వైద్య సేవ, ప్రాణదాన పథకాల సహాయంతో పూర్తిగా ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు.

అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నూతన సూపరిటెండెంట్ డాక్టర్ బి. మనోహర్

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



రుయా ఆసుపత్రి సూపరి టెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాత్రి 12 గంటలకు ఎమర్జెన్సీ క్యాజు వాలిటీ వెళ్లి ఆకస్మిక తని ఖీలు నిర్వహించిన డాక్టర్ బి. మనోహర్, పేద రోగు లకు ఎమర్జెన్సీ వార్డ్ నందు అందుతున్న వైద్యం గురించి అక్కడ ఉన్న వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న రోగులు మెరుగైన వైద్యం అహర్నిశలు వైద్యులు, వైద్యం అందిస్తున్నారని ఈ సందర్భంగా అక్కడ రోగులు తెలిపారు. ఎమర్జెన్సీ క్యాజువాలిటీ లో ఏదైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి వెంటనే తీసుకొని రావాలని అక్కడున్న వైద్యులకు, పీజీ వైద్య విద్యార్థులకు, నర్సింగ్ సిబ్బందికి, ఆదేశాలు జారీ చేశారు. పేద రోగులకు అహర్నిశలు మెరుగైన వైద్య సేవలందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.సర్జరీ డాక్టర్ విజయ్, ఆర్థో విభాగ వైద్యులు, మెడిసిన్ విభాగ వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్వో వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

నకిలీ ధృవపత్రాల సమర్పణపై చర్యలు..

.. ఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

తిరుపతి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

ఎస్పిడిసిఎల్ పరిధిలోని వివిధ సర్కిళ్ళలో వున్న సబ్‌స్టేషన్లలో పొరుగు సేవల ద్వారా షిఫ్ట్‌ఆపరేటర్ పోస్టుల నియామకాలకై నకిలీ ధృవ పత్రాలను సమర్పించిన వ్యక్తులపై చర్యలు తీసుకున్నట్లు ఆ సంస్థ సి ఎం డి శివశంకర్ లోతేటి బుధవారం ప్రకటనలో తెలిపారు. సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని సబ్ స్టేషన్లలో పొరుగు సేవల ద్వారా షిఫ్ట్‌ఆపరేటర్ల పోస్టుల నియామకాల కోసం కొందరు అభ్యర్థులు నకిలీ ధృవ పత్రాలతో ఆ పోస్టులను పొందారని ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ అంశంపై విచారణ నిర్వహించామని, తిరుపతి జిల్లా పరిధిలో ముగ్గురు, చిత్తూరు4, నెల్లూరు4, కడప38, కర్నూలు16, అన్నమయ్య1, అనంతపురం జిల్లాలో ముగ్గురు కలిపి మొత్తం 69 మంది ఐటీఐ విద్యను అభ్యసించకుండానే ఐటిఐ (ఎలక్ట్రిషియన్) పూర్తి చేసినట్లు నకిలీ ధృవపత్రాలను సమర్పించి, వాటి ద్వారా ఆ పోస్టులలో నియామకమైనట్లు విచారణలో వెల్లడైందని వివరించారు.

తిరుపతి డివిజన్

టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకోండి" - వరుణ్ సాయి

తిరుపతి విద్య, ఏప్రిల్ 1 ప్రభాత వార్త

రేణిగుంట రోడ్డులోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ (సి.ఆర్.ఈ.సిఎ)లో ఈసీఈ అసోసియేషన్ (ఎకో) ఆధ్వర్యంలో వాలెడిక్టరీ, ఫేర్‌వెల్ డే–2కె26 వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సి.ఎస్.ఇ సెమి నార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్ర మానికి విద్యార్థులు, అధ్యాప కులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కృష్ణతేజ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ డా. చదలవాడ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మేనేజ్‌మెంట్ ట్రస్ట్ సభ్యులు జి. వరుణ్ సాయి, జి. పద్మ సాహితి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. వరుణ్ సాయి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏఐ, డేటా సైన్స్, ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను పెం పొందించుకోవాలి" అని సూచించారు.కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా. భాస్కర్ పటేల్ మాట్లాడుతూ వాలెడిక్టరీ విద్యార్థుల సాధనకు గుర్తింపు కాగా, ఫేర్‌వెల్ వారి కొత్త ప్రయాణానికి నాంది అని తెలిపారు. ప్రొఫెసర్ సంజీవ రాయుడు, ఈసీఈ హెచ్‌ఓడీ డా. ఎం. విజయలక్ష్మి మ్ర విద్యార్థుల భవిష్యత్‌కు శుభా కాంక్షలు తెలిపారు.అసోసియేషన్ కోఆర్డినేటర్లు డా. ఎం. ఆదిశేషయ్య, ఏ. కుసుమ కుమారి పర్య వేక్షణలో కార్యక్రమం విజయవంతమైంది. అసోసియేషన్ ప్రెసిడెంట్ పునీత్, విభాగాధి పతులు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అకడమిక్ టాపర్స్,అటెండెన్స్ టాపర్స్, వివిధ స్పోర్ట్స్ కేటగిరీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపు కుంటూ నాలుగేళ్ల జ్ఞాపకాలను పంచుకున్నారు.

జిల్లా స్థాయిలో కీర్తి పతాకం ఎగరేసిన ఎస్‌పీడబ్ల్యూ

తిరుపతి విద్య, ఏప్రిల్ 1 ప్రభాత వార్త చిత్తూరు వేదికగా ఎస్‌వీయూ డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్

అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా స్థాయి ఉమెన్స్ స్టూడెంట్ పార్లమెంట్ పోటీలలో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (ఎస్‌పీడబ్ల్యూ) విద్యార్థినులు ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశా లలో ప్రిన్సిపల్ డా. టి. నారాయ ణమ్మ ప్రతిభ కనబరిచిన విద్యార్థి నులు కె. భార్గవి, జి. జయంతి, కె. మోనిషలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ కె. నాగపద్మ, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి సాయికుమారి పాల్గొన్నారు.

నేటి నుంచి జేఈఈ మెయిన్స్ పరీక్షలు

తిరుపతి విద్య, ఏప్రిల్ 1 ప్రభాత వార్త నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో జేఈఈ మెయిన్స్ రెండో సెషన్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 8వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.తిరుపతి కేంద్రంగా జూపార్క్ సమీపంలోని ఇయాన్ డిజిటల్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

మహిళా ఆరోగ్యంపై అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి విద్య, ఏప్రిల్ 1 ప్రభాత వార్త శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికను బుధవారం వీసీ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య టి. నరసింగరావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు, విద్యార్థినుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఏప్రిల్ 4 నుంచి 7 వరకు పింక్ బస్ సేవలు, వాకథాన్, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఏప్రిల్ 7న శ్రీనివాస ఆడిటోరియంలో జరిగే ప్రధాన సదస్సులో వైద్య నిపుణులు డా. ఎం. పద్మజ, డా. జె. కావ్యల ప్రత్యేక ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. హెల్త్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. వెంకట సుబ్బయ్య మహిళా సిబ్బంది, విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య సిహెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంకు ఇత్తడి కవచాలు విరాళం

పులిచెర్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త శ్రీ తిరుమల తిరుపతి అనుబంధ దేవాలయం మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఐదు కిలోల ఇత్తడి కవచములు విరాళంగా స్వామివారికి కల్లూరు వాస్తవ్యులు కీర్తిశేషులు నర్రా రుద్రయ్య వారి ధర్మపత్ని నర్రా గీతా వారి కుమారుడు హేమంత్ కుమార్ మరియు అల్లుడు మురళి వారి కుమార్తెలు నర్రా దివ్య, రోజా వారి మనవడు కీర్తి సాయి ఇత్తడి కవచములు ఇత్తడి కిరీటాలు స్వామివారికి విరాళముగా సమర్పించారని స్వామి వారు వీరికి ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించాలని కోరారు.

చక చకా సాగుతున్న ఆలయ అభివృద్ధి పనులు

పులిచెర్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త గ్రామస్తుల మహా సంకల్పం.. భగ వంతుని ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి పనులు చక చకా సాగు తున్నాయి.. పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లిలో బోధమృత గిరి ఆలయ అభివృద్ధికి గ్రామస్తు లు నడుం బిగించారు. ఈ ఆలయ ం కొండపైన ఉండడం సరి అయి న దారి లేకపోవడంతో తొలుత రో డ్డు నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామస్తులు నిర్ణయించారు. నిర్ణయం మేరకు జెసిబిలు, హిటాచిలతో, పనులను శరవేగంగా చేర్చారు. దీంతో ఆలయానికి రోడ్డు మార్గం పూర్తయింది. ఈ నేపథ్యంలో బుధ వారం ఆలయం వద్ద. గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి అందరూ చేయి చేయి కలపడం. విశేషం..

సప్తగిరి కాలనీ పంచాయతీ సభ్యులకు ఘన వీడ్కోలు

ప్రజాసేవే లక్ష్యంగా కొనసాగాలన్న నేతల పిలుపు



తిరుపతి రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండలంలోని సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులకు ఆత్మీ య వీడ్కోలు సభ ఘనంగా నిర్వ హించారు. వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేవీ నాగభూషణమ్మతో పాటు వార్డు సభ్యులు దీపశ్రీ, మంజుల, కవిత, మహేశ్వరరెడ్డి, పృధ్వీ, శాంతమ్మ, సుధ, మురుగ, వెంకట సుబ్బమ్మలను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగుల సమన్వయంతో గ్రామం విశేష అభివృద్ధి సాధించింద న్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించడం అభినందనీ యమన్నారు. గతంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి సహకారం కూడా గ్రామ అభివృద్ధికి దోహదపడిందని గుర్తుచేశారు. ఏప్రిల్ 2 తరువాత ప్రస్తుత సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం ముగుస్తుందని, అయితే ప్రజాసేవకు పదవులు అడ్డంకి కావని, ఎప్పటికీ సేవాభా వంతో ముందుండాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాల్సి న బాధ్యతను మరువకూడదన్నారు.ఎంపీపీ విడు దల మాధవ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భానుకుమార్ రెడ్డి, స్థానిక నేతలునారాయణరెడ్డి,శివశంకర్‌రాజు,బత్తల గోపి, రమేష్, మహమ్మద్ ఖాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ఘనంగా ఆత్మీయ అభినందన సభ

శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పండిట్ దీన్ దాల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత్ వికాస్ పురస్కారాలలో భాగంగా మహిళల స్నేహపూర్వక పంచాయతీ కింద శ్రీకాళహస్తి రూరల్ మండలం బొక్కస పాలెం గ్రామపంచాయతీ ఎంపిక కావడం విశేషమని తెలుగుదేశం మండల అధ్యక్షులు ఆక్షింతల కృష్ణ యాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాండ్ కింద కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులపై దృష్టి సారించి విశేషంగా పాలన చేస్తుందన్నారు. ఈ ఆత్మీయ అభినందన సభకు శ్రీ కాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగినేని చెంచయ్య నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ భక్తి రెడ్డి, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీమండల ప్రెసిడెంట్ ఆక్షింతల కృష్ణ యాదవ్, మాజీ పార్టీ ప్రెసిడెంట్ కామేష్ యాదవ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి , పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి, మహేష్, రవి, మాజీ సర్పంచ్ రేఖ అధికారులు డి ఎల్ పి ఓ సుస్మిత ఎంపీడీవో పెంచల శ్యామ్ ,డిప్యూటీ ఎండిఓ పద్మజా ,వరప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెన్షన్ పండగలో రావిళ్ళ

తొట్టంబేడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం శివనాదపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు ముని రాజా నాయుడు,ఎంపీడీవో సురేంద్రనాథ్ పెన్షన్లను మండల గ్రామాల్లో తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్డబ్ల్యు భార్గవ్, కార్యదర్శి పురుషోత్తం,శంకరయ్య వెంకటరామయ్య, మధు, మోహన్ నాయుడు, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ

-యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు

తొట్టంబేడు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: తొట్టంబేడు మండల కొణతనేరి పంచాయతీ పరిధిలోనీ గుర్రప్పనాయుడు కండ్రిగలో మండల అధ్యక్షుడు రావిళ్ళ.ముని రాజానాయుడు ఆదేశాల మేరకుఖిఎన్టీఆర్ భరోసాఖి పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచిన పింఛన్ పార్టీలతో సంబంధం లేకుండా మొత్తాన్ని లబ్ధిదారులకు సకాలంలో అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు పాఠశాలలు

తొట్టంబేడు ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలు ఉచిత, నాణ్యమైన విద్యను అందిస్తూ, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో, ఆధునిక వసతులు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నాయి అనీ ఇవి కేవలం చదువు మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, క్రమశిక్షణ మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్నాయి అని ఆదర్శ ప్రాథమిక పాఠశాల చియ్యవరం.. ప్రధానోపాధ్యా యులు దేవేంద్ర పెరిమిడి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడిమన బాధ్యత ఎన్రోల్మెంట్ డ్రైవ్ 5వ రోజు కార్యక్రమంలో భాగంగా 4మంది విద్యార్థుని,విద్యార్థులను ఆదర్శ ప్రాథమిక పాఠశాల,చియ్యవరం నందు అడ్మిషన్ చేసుకోవడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శ్రీమతి సుహాసిని, గంగారావు,రాజేంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్ జారీ

తొట్టంబేడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కాసరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్టు యూనిట్ ఇంచార్జ్ చింతపట్ల భాస్కర్ నాయుడు బుధవారం తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ కొత్తగా బి.కుమారి డయాలసిస్ రోగికి, పదివేల రూపాయలు కొత్త పెన్షన్ కూటమి ప్రభుత్వంలో జారీ చేయడంపై ఎంతో కృషిచేసిన శాసనసభ్యులు, బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి, కాసరం తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ చింతపట్ల భాస్కర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి, చెన్ను రాఘవులు యాదవ్, చింతపట్ల, రత్నం నాయుడు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

కొత్తపేటలో అయ్యప్ప పడిపూజ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని కొత్తపేట కార్గిల్ ఎసెంటర్ వద్ద వెలసిన సిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద శబరిమల అయ్యప్ప జన్మదిన నక్షత్రం సందర్భంగా తత్వమసి సేవా సమితి సారధ్యంలో పడిపూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. బుధవారం జరిగిన ఈ అయ్యప్ప జన్మనక్షత్రం సందర్భంగా 18మెట్లను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇక్కడ వందలాది మందికి అన్న ప్రసాదాలను అందించారు. అన్నదానాన్ని శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో తత్వమసి సేవా సమితి సభ్యులు యస్.సురేంద్రన్,యన్ సుధాకర్, ఎస్,కృష్ణారెడ్డి, హెచ్ శ్రీనివాసరావు, అంజూరు వెంకీ, ఈశ్వర్ సాయి, ధన తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయాలలో ఏర్పాట్లు పరిశీలన

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయం, బంగారమ్మ ఆలయాలను బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించారు.ఈ నెల 5న బంగారమ్మ ఆలయ జీర్ణోద్ధారణకు నిర్ణయించారు. ఇక్కడ బాలాలయ ఏర్పాట్లును పరిశీలించారు.ఇక్కడ ఏర్పాట్లును ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రాజేశ్వరి వివరించారు. రూ.7లక్షలతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ దేవతగా బంగారమ్మ ఆలయం దశల వారిగా అభివృద్ధి చెందుతుంది. కాగా ఇక్కడ ఆంజనేయస్వామి ఆలయం వద్ద పరిశీలించారు. కాగా ముత్యాలమ్మ ఆలయంలో ఈ నెల7 నుంచి ముత్యాలమ్మజాతర నిర్వహించనున్న దృష్ట్యా ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ బికె వెంకటేశులు, ఆలయ ఎఇఒలు హేమామాలిని, పర్యవేక్షకులు రవి, చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ స్థపతి కుమార్,రాజేశ్వరి పాల్గొన్నారు.

ఇకపై కార్మికులకు చీకటి రోజులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తున్న నేపథ్యంలో ఇకపై కార్మికులకు చీకటి రోజులు తప్పవని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేశారు. మోడీ మనసు మారి, పాత కార్మిక చట్టాలను అమలు చేసే వరకు కార్మికులు బ్లాక్ డే నిరసనలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు గంధం మణి, మణి, ఐఎఫ్‌టీయూ నాయకులు కల్పన, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ నాయకులు ఘన సన్మానం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రుయా హాస్పిటల్ నూతన సూపరిం టెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మనోహర్‌ను బుధవారం పలువురు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, రుయా సెక్యూరిటీ మేనేజర్ శంకర్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా మహేంద్ర, ఎస్ఓ రవిచంద్రబాబు సహాయ కార్యదర్శి కిషోర్ దొరస్వామి సునీల్ కిషోర్ ఈశ్వరరావు డాక్టర్ మనోహర్ కు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మా చెరువును కాపాడండి!

-అన్నదాతల్ని ఆదుకోండి-చిట్టత్తూరు ప్రజలు ఆవేదన

తొట్టంబేడు ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే వేసేయ్ పాగా అనే ఆక్రమణ దారులు ప్రస్తుతం కొత్త ట్రెండ్‌ను సృష్టిస్తున్నారు. కాలువ పోరంబోకులు, చెరువులు,వరక కాలువల్ని లక్ష్యంగా చేసుకున్నారు. అధికార పార్టీ నాయకుల అండ ఉంటే ఏదైనా సాధ్యమే అనే రీతిలో రెచ్చిపోతున్నారు. ఒకటేమిటి మట్టి,ఇసుక,ఏదీ వదలటం లేదు. అన్ని వ్యాపారంగా మలచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలం చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబరు 42 లో 180 ఎకరాల విస్తీర్ణం కలదు, ఈ భూమిలో అధికార పార్టీకి చెందిన లీడర్లు సుమారు 20 ఎకరములు కబ్జా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో చెరువు భూములను ఆక్రమణకు గురవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే చొరవతో చెరువులో అక్రమంగా ఆక్రమించుకొని పైరు పెడుతున్న వాళ్లకు నోటీసులు ఇచ్చి, దున్నే భూమిని ఖాళీ చేయించి జెసిబి సహాయంతో హద్దులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఎవరు పేరు పెట్టని చెరువు భూముల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ చెరువును సాగు చేయడం మొదలు పెట్టారని గ్రామస్తులు గగోలు పెడుతున్నారు. అంతేకాకుండా చెరువులో ఉన్న గ్రావెల్ను అక్రమంగా అధికార పార్టీ అండతో అమ్ముకుంటున్నారని, ఇది ఏమని ఎవరైనా అడిగితే అధికారం మాది మేము చెప్పిందే వేదం అవసరమైతే చెరువు కట్ట లేపేసి చెరువును సాగు చేసుకుంటాం అని ధిమాగా తెగేసి చెబుతున్నారని గ్రామస్తులంటున్నారు. కబ్జా వైపు కన్నెత్తి చూడని అధికారులు చిట్టత్తూరు చెరువు కబ్జాకు గురవుతున్నాయి అని పదేపదే చెప్పిన, స్థానిక శాసనసభ్యులు సమావేశాలు పిఆర్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించి అధికారులకు గ్రామ ప్రజలు అర్జీ ఇచ్చినా కూడా ఏమీ తెలియనట్టు అధికారులు చోద్యం చూస్తున్నారని,ఇలానే కొనసాగితే రాబోవు రోజుల్లో చిట్టత్తూరు చెరువు మొత్తం కబ్జాకు గురవుతుందని, ఇలాంటి వాళ్లు పార్టీకి నష్టం వాటిల్లుతుందని స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు. అన్నదాతలకు సంబంధించిన చెరువు ఆక్రమణలకు గురౌతుంది మొర్రో అంటూ రోదిస్తుంటే మాకేమి పిర్యాదులు అందలేదని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మొద్దు నిద్రలో ఉండటం గమనిస్తే రైతుల పట్ల అధికారుల తీరు తెలుస్తుంది.

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ

- వారంలో విధిగా నాలుగు హాస్టళ్ళు తనిఖీ - విద్యార్థులకు నాణ్యమైన భోజనం- కలెక్టర్

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం, చదువు పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక వసతుల కల్పనపై అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వంపై నమ్మకంతో పేద పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను సంక్షేమ హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యంపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం భోజనం ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి నెల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, సురక్షితమైన మంచినీరు అందించాలన్నారు. హాస్టల్ విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. అలాగే కుప్పంలోని ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో తగిన సౌకర్యాలు లేని దృష్ట్యా హాస్టల్‌ను సజావుగా నిర్వహించడానికి, విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించడానికి కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ సహకారంతో అద్దె భవనం గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ సంక్షేమ హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

గడ్డూరు గ్రామస్తులచే పశువుల పండగ

శాంతిపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శాంతిపురం మండలం గడ్డూరు గ్రామస్తులు బుధవారం కెనమాకుల పల్లి సమీపంలో పెద్ద ఎత్తున పశువుల పరుగు పందాలు నిర్వహిం చారు. ఎక్కువగా కర్ణాటక, తమిళ నాడు నుంచి పోటీలో పాల్గొనేందుకు ఎద్దు వచ్చాయి.పోటీల్లో గెలుపొందిన ఎద్దకు పెద్ద ఎత్తున బహుమతులు అందించారు. అయితే పశువుల పండగ పేరుతో గ్రామాల్లో పెద్ద ఎత్తున బహుమతులు పెట్టడం ఎంత్రీ ఫీజులు కూడా అదే రేంజ్ లో కట్టించుకోవడం జరుగుతుంది. అయితే ఇలా పశువులను పండగల పేరుతో హింసించడం మంచిది కాదని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి పశువుల పండుగను సంక్రాంతి సమయంలోనే నిర్వహించుకునేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ పండగల్లో ఎవరికైనా ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది అధికారులు అయితే దగ్గరుండి ఇలాంటి పండగలను అనుమతిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

రోగులకు మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్

చిత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్‌టి లెప్రసీ వార్డును ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ లెప్రసీ వార్డుకు అవసరమైన ఫిజియోథెరపి పరికరాలను త్వరలోనే సమకూర్చడం జరుగుతుందని, రోగులకు సమగ్రంగా, సమయానికి సరైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ లెప్రసీ రోగులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామన్నారు. సమాజంలో లెప్రసీ వ్యాధి వున్న వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. ఈ సందర్భంగా లెప్రసీ రోగులకు ఎంసిఆర్ ఫుటోవేర్, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బిజి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, ఆర్ఎంఒ డాక్టర్ సంధ్య, టిహెచ్ లెప్రసీ మెడికల్ వార్డు మెడికల్ ఆఫీసర్ ఎస్.బాలరాజ్, జిల్లా ఎప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సంతకాలతో రిజిస్ట్రేషన్

- సర్వేయర్, విఆర్ఓ, గ్రామ కార్యదర్శి సంతకాలు ఫోర్జరీ - పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసిల్దార

శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఓ స్థలం రిజిస్ట్రేషన్ కోసం ఓ వ్యక్తి ఏకంగా తమ గ్రామ పంచాయతీకి సంబంధించి పంచాయతీ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్ సంతకాలను ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశాడు. ఈ విషయంపై కార్వేటినగరం రిజిస్ట్రార్ కార్యాలయ అధికారికి అనుమానం రావడంతో ఈ విషయంను ఎస్ఆర్ పురం మండల తహసిల్దారు దృష్టికి తీసుకెళ్ళాడు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో వెళ్ళి విచారించిన అధికారులకు రెవెన్యూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసినట్లు స్పష్టం అయ్యింది. ఈ మేరకు ఎస్ఆర్ పురం తహసిల్దారు పోలీసులకు ఫిర్యాదు చేసి ఈ ఘటనపై విచారించి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని పొదలపల్లి గ్రామం చెందిన సుబ్రమణ్యం కుమారుడు ఆర్.జానకిరాములు తన ఇంటి స్థలంను పంచాయతీ కార్యదర్శి రమణి, విఆర్ఓ దొరస్వామి, సర్వేయర్ అఖిల్ సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ రబ్బరు స్టాంపులతో తప్పుడు దృవీకరణ పత్రం సృష్టించి కార్వేటినగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్ల ద్వారా స్థల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశాడు. ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ జరిగిందని తహసిల్దారుకు ఫిర్యాదు అందడంతో ఈ మేరకు అధికారులను గ్రామంకు వెళ్ళి విచారించి రావాల్సిందిగా తహసిల్దారు ఆదేశించారు. ఈ మేరకు గ్రామానికి వెళ్ళిన అధికారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఉపయోగించిన సంతకాలు పూర్తిగా ఫోర్జరీ సంతకాలు అని గుర్తించి ఈ విషయంను తహసిల్దారు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్వేటినగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దాఖలు చేసిన నకిలీ సర్టిఫికేట్ల కాపీని సేకరించారు. ఆ కాపీ నకిలీ పత్రం అని నిర్ధారించిన విఆర్ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్‌లు ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్‌ను కలిసి తమ సంతకాలను ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్‌కు వాడుకున్నారని ఈ మేరకు విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభం అయ్యింది.

తూకివాకం చెరువులో మృతదేహం!

రేణిగుంట ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రేణిగుంట మండలం తూకివాకం చెరువులో సుమారు 45 సంవత్సరాల యువకుడి మృతదేహం నీటిలో తేలుతూ బుధవారం సంచలనం సృష్టించింది. తూకివాక చెరువులో దాదాపు 45 సంవత్సరాల యువకుడి మృతదేహం బోర్లా పడి ఒంటిపై బట్టలు లేకుండా బాగా ఉబ్బి దుర్గంధంతో ఉండడాన్ని స్థానికులు గుర్తించి భయంతో పరుగులు తీశారు. స్థానికుల ద్వారా విషం తెలుసుకున్న గాజులమండ్యం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం బాగా ఉబ్బిపోయి దుర్గంధం వెదజల్లడంతో మృతి చెంది దాదాపు రెండు రోజులు అయ్యి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు పంపారు.

స్వామి అమ్మవార్ల పౌర్ణమి ఉత్సవం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లనుచక్కగా ముస్తాబు చేసారు. బబోయిలు మోసుకుంటూ వచ్చారు. పట్టణంలోని అలంకార మండపం వద్ద స్వామి అమ్మవార్లను ఊరేగింపుకు శ్రీకారం చుట్టారు. ఆలయ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి పర్యవేక్షణలో గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రశాంతంగా తుంబురు తీర్థ పుణ్యస్నానాలు

తిరుమల,ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: తుంబురు తీర్థ ముక్కోటిలో భక్తులు పాల్గొని తీర్థ స్నానాన్ని ఆచరించారు. టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశాలతో అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

అభిమాన గాయకుడు....ఘంటసాలకు పూజలు

తిరుపతి,ఏప్రిల్ 1ప్రభాతవార్త: అభిమాన గాయకున్ని స్మరించుకుంటూ ఆయన అభిమానులు ప్రతి నెల ఒకటవ తేదీ ఘంటసాల విగ్రహానికి మంచినీటితో శుద్ధి చేసి పుష్పాం జలతో నివాళి అర్పిస్తున్నారు. తిరుపతిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులు బుధవారం ఉదయం భవానీనగర్‌కూడలిలోని ఆయన విగ్రహాన్ని మంచినీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాయలసీమ రంగస్థలి సభ్యులు ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఘంటసాల అభిమానులు డాక్టర్ సోము ఉమాపతి, డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం లను ఘనంగా సత్కరించారు ,ఈ సందర్భంగా గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాల ను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం , పోలే జనార్దన్ రెడ్డి రామకృష్ణారెడ్డి ,టీచర్ తిరుమలయ్య, ఆర్ ఎం ఎస్ భాస్కర్ , గాయకుడు కస్పాపద్మనాభం, పురోహితుడు సురేష్ స్వామి, ఆది గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్‌పై అవగాహన

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 1ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి బుదవారం భాస్కరపేటలో నివాసముంటున్న చేనేత కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. తిరుపతి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఎడిఇ శైలజ,సిడిఈ పి.హరినాథ్ బాబులు పాల్గొని కార్మికులకు వివరించారు.ఈ పథకానికి సంబంధించి వివరిస్తూ ప్రభుత్వం ప్రకటించిన సబ్సీడీ పథకం నేటి నుంచి అమలు జరుగుతుందని వివరించారు. చేనేత కార్మికులకు 200యూనిట్ల విద్యుత్ ఉచితంకు సంబంధించి అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమాలకు చల్లా గోవిందయ్య, చల్లా సునీతమ్మ, కన్నా వెంకటేశ్వర్లు పాల్గొని ప్రభుత్వం చొరవకు ధన్యవాదాలు తెలిపారు.

హత్యాయత్నం కేసులు ముగ్గురు అరెస్టు

తొట్టంబేడు,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని శీతాలంబ అలయం సమీపంలో గత నెల 21వ తేది రాత్రి జరిగిన ఓ సంఘటనలో సంబంధం లేని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి అటెండర్ బాలకృష్ణపై దాడి సంఘటనలో మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు బుదవారం టూటౌన్ సిఐ నాగరాజు మీడియా సమావేశంలో తెలిపారు. ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని బుదవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. గత నెల 21న బాలకృష్ణపై హత్యాయత్నంకు కిడ్నాప్ చేసినట్లు వివరించారు. ఈ కేసుకు సంబందించి బుదవారం పరారీలో ఉన్న పిల్లి మునిజయకృష్ణ ప్రసాద్ అనే మాస్ (22) షేక్ హిదాయత్‌లను ముందుగానే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని పరారీలో ఉన్న మల్లాది మహేష్ (23) పసల సోమశేఖర్ (23), పసల నా